// సమర్థ సద్గురు

ఆధ్యాత్మిక మాసపత్రిక

శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా

ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.

web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com

# సమర్థ సద్గురు

ఆధ్యాత్మిక మాసపత్రిక

శ్రీకాళీగార్డెన్స్ ఆశ్రమం - 522508, గుంటూరు జిల్లా

ఫోన్ (0863) 2293645, 2293862, 2293206.

web : www.mathaji-babuji.org samardhasadguru@rediffmail.com

సంపాదక వర్గము

డి.జె. బాలకృష్ణ లాల్

మిస్. పి. ఇందిరాదేవి

డా॥ యమ్. స్వర్ణముఖి

సంపుటి 37 సంచిక 10
పేజీలు 44
జూన్ 2018

5సం॥ల చందా రూ. 250
2సం॥ల చందా రూ. 120
సంవత్సర చందా రూ. 60
విడిప్రతి వెల...... రూ. 5

బ్యాంక్ డ్రాఫ్టు Y.S.C.K.P.M చారిటబుల్ ట్రస్ట్, A/C సమర్థ సద్గురు ,పేరుతో డ్రా చేయండి. M.O, బ్యాంక్ డ్రాఫ్టు పంపవలసిన చిరునామా
మేనేజరు
సమర్థ సద్గురు మాగజైన్
శ్రీకాళీగార్డెన్స్ - 522508, నంబూరు
గుంటూరు జిల్లా

printed and published by C.V. Ramana Babu on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh and Published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, Editor DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL

ఈ సంచికలో ............................ ....... పేజీ

భద్రవాక్యం ........................................ 4
శ్రీబాబూజీ ఉవాచ........................................ 6
అమ్మమాట........................................ 9
త్రిపురా రహస్యం ........................................ 11
పూజ్యశ్రీ మాతాజీవారి 2018
అమెరికా పర్యటన .......................... ....13
జూన్ మరియు జులై నెలలలో
శ్రీమాతాజీ వారి కార్యక్రమములు ...........15
వార్తా లహరి ....... ....................... ......................18
యోగవాశిష్ఠము ........................................ 25
శ్రీకాళీగార్డెన్స్ కార్యక్రమాలు.............................27
పరిప్రశ్న ........................................ ..28
శ్రీకృష్ణ కర్ణామృతము ........................................31
సగుణం నిర్గుణం ............................ ...................32
కర్మత్రయం ..................... ..................... ......................34
కైవల్యోపనిషత్ ... ........................................36
సమర్థ సద్గురునాధుని దివ్యచరిత్ర.....39
విష్ణు కథలు ....... ............................ ...................41

# భద్ర వాక్యం

- పరాశర ప్రసాద్

వేదైరనేకై రహమేవ వేద్యో । వేదాన్తకృద్వేద విదేవచాహమ్॥
నపుణ్య పాపో మమ నాస్తినాశో । నజన్మదేహేంద్రియ బుద్ధిరస్తి ॥
(కైవల్యోపనిషత్తు 22 శ్లో॥)

వేదమంత్రాలుగాని, బ్రాహ్మణములుగాని, ఉపనిషత్తులుగాని పరమాత్మ తత్త్వాన్ని తెలియజేస్తున్నాయి. వేదసారమంతా పరమాత్మ తత్త్వమే. దృశ్య ప్రపంచంలోని సుందరమైన అనంతశక్తి అయిన పరమాత్మనే వేదములు స్తుతిస్తున్నాయి. బ్రాహ్మణములు కర్మకాండ ద్వారా పరమాత్మను చేరువవ్వటానికి తోడ్పడుతున్నాయి. పరమాత్మ తత్త్వాన్ని పొందటానికి ఉపనిషత్తులు దోహదం చేస్తున్నాయి.

ఆత్మానుభూతిని పొంది, తత్త్వాన్ని సాక్షాత్కరింపజేసుకోవటానికి తానాశ్రయించిన సద్గురుమూర్తి బోధాశ్రవణము యొక్క విచారణ అవసరము. సమస్త వేదములచేత తెలియబడేవాడను 'నేనే'. ఉపనిషత్తులను తెలియజేసిన వాడను 'నేనే'. వేదవిదుడను 'నేనే'. నాకు పుణ్యపాపములు లేవు. నాకు జన్మలేదు, నాశనము లేదు. దేహేంద్రియ మనో భావాలు లేవు - అని తెలియజేసిన సద్గురుమూర్తి పరమ అనుగ్రహం చేతనే ఆత్మ సాక్షాత్కారము సాధ్యపడుతోందని సాధకులు గుర్తించాలి. సాధకునిలోని చైతన్యమే జ్ఞానసిద్ధికి దోహదం చేసేది. ఆ ప్రకాశమే బంధ విముక్తికి తోడ్పడేది. తనను తాను తెలుసుకోవటానికి చైతన్యమే సహాయపడుతోంది. తానే ఆ శుద్ధ చైతన్య తత్త్వమని చివరకు సాధకుడు గుర్తించగలుగుతాడు.

బంధానికి కారణము అవిద్యయే. యాంత్రికంగా ఉచ్ఛ స్వరంతో వేదమంత్రాలు వల్లెవేయటంతో ఆత్మజ్ఞానం కలుగదు. వేదవాక్కులు జ్ఞాన సిద్ధికి మార్గదర్శకాలు మాత్రమే. వేదవిత్ అంటే ఆ మంత్రాలలోని రహస్యాలను అనుభవించటమే. సద్గురుమూర్తిని ఆశ్రయించి, ఆయన అనుగ్రహంతో దేహేంద్రియ మనోబుద్ధులను అధిగమించిన సాధకుడు భేద రహిత స్థితిని సాధించి, కాలాన్ని జయిస్తాడు.

ఆత్మ యందే ప్రతిష్ఠితుడై అక్షరస్వరూపుడుగా నిలిచిపోతాడు. భూతకాలంలోని భావాలు నశించిపోతాయి. వస్తువు వునికి మాత్రమే

గోచరిస్తుంది గాని, నామరూపాలు, గుణదోషాలు అదృశ్యమవుతాయి. ఆత్మవస్తువుకి నామరూపాలు, గుణదోషాలు లేవు. పుట్టుక, నాశములు లేవు. అది అన్ని కాలాలలోనూ వుంటుంది. మట్టికుండ నశిస్తుంది కానీ, మట్టి నశించదు. సాధారణ మానవుడిలో ఆలోచనలు, పాపపుణ్యాల ఆధారంగా మనస్సులో ముద్రపడి వాసనగా మిగిలిపోతుంది. అది జన్మకి దారి తీస్తుంది.

కాని మనోవృత్తులను ఆలోచనలను అధిగమించిన సాధకుని స్థితి వేరు. అతనిలో వాసనలు లేవు. అందువలన అక్షరము, అద్వయము అయిన పరమాత్మ అనుభూతిని పొందుతాడు. ఆత్మపైన ఆరోపితమైన వస్తువు పుట్టవచ్చు, నశించవచ్చు ఆ మాలిన్యము ఆత్మకు అంటదు. త్రాడుని పాముగా భ్రాంతి చెంది ఆరోపితమైనంత మాత్రాన త్రాడులో విషము చేరలేదు కదా!. దేహేంద్రియాదులు, పుట్టాయిగాని ఆత్మవస్తువు పుట్టలేదు. అది ఉన్నదే. అది సర్వవ్యాపకంగా ఉంది.




భీమవరంలో శ్రీ బాబూ భక్తసమాజ్ వారు 14-5-2018న,
మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు.

# శ్రీబాబూజీ ఉవాచ - పరాశర ప్రసాద్

1-1-1980

శ్రీబాబు దర్శనార్థము కొంతమంది భౌతికశాస్త్రవేత్తలు వచ్చారు. వారు విజ్ఞానశాస్త్రము సాధించిన ప్రగతిని గురించి చర్చించారు. బాబు వారికి ఒక ప్రశ్న పెట్టారు. "వార్ధక్యాన్ని ఏ వైద్యుడైనా ఆపగలడా? పోనీ శాస్త్రజ్ఞుడు పండిన ఆకుని పచ్చి ఆకుగా మార్చగలడా? లేక పచ్చి ఆకు పండి పోవటాన్ని నివారించగలడా?". వారు మౌనం వహించారు. "ఇవి సాధ్యం కానివేకదా!" అన్నారు శ్రీ బాబు. వారూ అంగీకరించారు.



శాస్త్రవేత్తలు వెంటనే కల్పించుకొని 'మేము ఒక మహాత్ముని దర్శనార్థం వెళ్ళాము. ఆయన మంచి వక్త. భగవంతుని గూర్చి చక్కని ప్రసంగాలు చెప్తారు. కాని, ఆయన గురుదక్షిణ వసూలు చేయటం. నస్యం పీల్చటం వంటి గుణాలు కలిగియుండటం అప్రతిష్ఠాకరం కదా?'అని ప్రశ్నించారు.

శ్రీ బాబు కల్పించుకొని "ప్రతి వ్యక్తిలోనూ మంచీ చెడూ వుంటాయి. మనము మంచిని మాత్రమే గ్రహించాలి. మనకున్న ధనంలో కొంత సత్కార్యాలకి వినియోగించటం ద్వారా మనము భగవంతుని దృష్టిలో పడతాము" అని చెప్పారు.

"మన శాస్త్రజ్ఞులు అణువును, పరమాణువును ఛేదిస్తే శక్తి విడుదల అవుతుందని కనుగొన్న విషయం మనకు తెలిసిందేకదా! ఈ శక్తిని వినియోగించి మారణాయుధాలు తయారుచేస్తారు. అవి కేవలం మానవ వినాశానికి మాత్రమే తోడ్పడుతాయి. వీటికన్నా సూక్ష్మమైనదీ, శక్తివంతమైనదీ ఉంది. అది మానవ వినాశనానికి కాకుండా మానవునికి ఆనందాన్ని ఇస్తుంది. అదే ఆత్మానందము. ఆ ఆనందము శాశ్వతమైనది. అది ఏ శాస్త్రజ్ఞుని పరిశోధనకి అందనిది. అది ధ్యానయోగము ద్వారా మాత్రమే పొందగలిగేది. అట్టి ఆనందమే చిన్మయానందము,

సచ్చిదానందము, మోక్షానందము.అది గురుదేవుని అనుగ్రహం ద్వారా మాత్రమే పొందగల్గుతారు. మోక్షానందము పొందిన మనస్సు తిరిగి ప్రాపంచిక విషయాల మీదికిపోదు. మన శాస్త్రజ్ఞులు పరిశోధనలు చేసి కనుగొన్న అనేక విషయాలు మన అథర్వణ వేదంలో ఉన్నాయి. ప్రాచీనకాలంలో మన ఋషులు ధ్యానయోగం ద్వారా మోక్షానందాన్ని పొందే విధానాన్ని కూడా కనుగొని వారి అనుభవాలను అనేక గ్రంథాల రూపంలో ప్రజలకు అందజేశారు. వారు పొందిన ఆనందానికి మనలను వారసులను కమ్మన్నారు. వారు ఎంత నిస్వార్థపరులో ఆలోచించారా! మీరు పరిశోధన విషయాలను మీ విద్యార్థులకి గురుదక్షిణ లేకుండా, ఏ విధమైన ధనకాంక్ష లేకుండా తెలియజేస్తారా?"

"నేను మిమ్మల్ని తప్పుపట్టడం లేదు. విషయం చెపుతున్నాను. మీరు పాపం ఉదరపోషణార్థం విద్యని అభ్యసించారు కాబట్టి ధనార్జన తప్పదనుకోండి! దానిని కాదనను. కాని మీరు ఆర్జించిన ధనంలో మీ భార్యాపుత్రాదులను పోషించుకొని, మీ భవిష్యత్తుకి కొంత నిల్వచేసుకోగా, మిగిలిన దానిని సత్కార్యాలకి వినియోగించవచ్చు కదా! అదే నిస్వార్థ సేవ. అదే త్యాగము. అదే నిష్కామ కర్మ. ఫలితం ఆశించని కర్మ. అదే భగవంతుని సాన్నిధ్యానికి చేర్చేది. అదే గురుకృపని పొందే అర్హత సంపాదించిపెట్టేది. మీరంతా చదువుకున్నవారు, శాస్త్రజ్ఞులు. మీతో మాట్లాడాలంటే నా గుండె టకాటకా కొట్టుకుంటుంది. మీ కందరికి తెలిసినదే, మన దేశ చరిత్రలో జరిగిన ఒక సంఘటన చెప్తాను.

మన దేశాన్ని పూర్వకాలంలో పురుషోత్తముడు పరిపాలించిన కాలంలో మన దేశంపై అలెగ్జాండరు దండయాత్ర జరిపి దేశాన్ని జయించి, మహాచక్రవర్తి అని బిరుదు సంపాదించాడు. అయినా తృప్తిలేదు. మనస్సులో అసంతృప్తి, ఇంకా ఏదో సంపాదించాలని, జయించాలని తాపత్రయపడుతున్నాడు అలెగ్జాండరు.

తృప్తి చెందని అలెగ్జాండరు దేశపర్యటన జరిపే సమయంలో, మహారణ్యంలో తపస్సులో నిమగ్నుడైన ఒక సన్యాసి (యోగి)ని చూసి నేను మహాచక్రవర్తిని, ఈ సామ్రాజ్యాన్నంతా జయించాను. నీవు కూడా నాకు దాసుడవు కావాలి. లేచి నన్ను వేడుకో అంటాడు. కాని ఆ సన్యాసి చలించక, 'మహారాజా! సామ్రాజ్యాన్ని జయించగల్గావు. మహా సామ్రాజ్యనేతవు అయ్యావు కాని నీ మనోసామ్రాజ్యాన్ని జయించ లేకపోయావు. అందుచేతనే తృప్తి, ఆనందములేదు. నీవు నన్ను

జయించలేవు. నేను సన్యాసిని, సర్వసంగపరిత్యాగిని, ఆత్మానంద స్వరూపుడను' అని పల్కిన వెంటనే అలెగ్జాండరు క్రిందికి దిగివచ్చి ఆ సన్యాసికి నమస్కరిస్తాడు, అది అతడి పూర్వజన్మ సంస్కారము. మహాత్ముని దర్శనం ద్వారా జ్ఞానోదయమైంది అలెగ్జాండరుకి.

ఇది జరిగిన గాథ. కల్పితముకాదు. కథకాదు. మనస్సుని జయించాలంటే గురువుని ఆశ్రయించాలి. ఆశ్రయించినంత మాత్రంచేత మనస్సు నిలబడదు. గురుదేవులయందు విశ్వాసం ఉండాలి. గురుదేవులని మానవులుగా భావించరాదు. వారి చర్యల్ని అనుమానించరాదు. అలాచేస్తే విశ్వాసం కుదరదు. దానివలన మనము పతనం అవుతాము.

ఒకసారి గురునానక్ తన శిష్యులతో కలసి యాత్ర చేస్తున్న తరుణంలో వారి ప్రయాణానికి ఒక నది అడ్డం వస్తుంది. గురునానక్ మాత్రం ఆ నదీజలాలపై నడిచి వెళ్ళిపోతూ ఉంటారు. కాని శిష్యులు మాత్రం నది ఒడ్డున నిలుచుని 'గురుదేవా ఈ నదిని దాటే మార్గం మాకు కూడా సెలవియ్యండి' అని వేడుకుంటారు. గురునానక్ వెంటనే "భయపడకండి నేను భగవన్నామము ద్వారా నదిని దాటగలుగుతున్నాను. మీరు గురు నామస్మరణ చేసుకోండి. సంశయించకండి. నదిని దాటగలుగుతారు" అని చెపుతాడు.

అలాగే గురునామం చేస్తూ నదిని దాటుతున్న వారిలో ఒక సంశయం వస్తుంది. 'గురుదేవులు కూడా మనవంటి మానవులే కదా! వారి స్మరణ ఎందుకు చేయాలి? మనము కూడా దైవస్మరణ చేస్తే మంచిదికదా!' అని అనుమానం కలిగిన వెంటనే వారు నదిలో మునిగిపోతారు. "గురుదేవా! నదిలో మునిగిపోతున్నాము రక్షించండి రక్షించండి" అంటారు శిష్యులు. "గురునామాన్ని స్మరించండి! మీకు ఏ విధమైన భయము లేదు" అని అభయమిస్తాడు నానక్. రెండవ పర్యాయము కూడా అదే విధంగా అనుమానిస్తారు. ఇక మూడవ పర్యాయము మాత్రము గురునానక్ వారిని రక్షించి, గురువుయందు సంపూర్ణ విశ్వాసం కల్గిఉండాలని, దాని ద్వారానే వారు తమ గమ్యాన్ని చేరగలరని బోధిస్తారు.

శ్రీ బాబూజీ చేసిన బోధను విన్న శాస్త్రవేత్తలు సెలవు తీసుకొని తృప్తిగా వెళ్ళారు.

(గత సంచిక తరువాయి)

# అమ్మమాట

- జపమాల ప్రసాద

## 'సూచన మంత్రం'

ఇక చివరగా, మంత్రానుష్ఠానం ఎలా చేయాలి అనే విషయానికి వద్దాము. ఈ 'హంస స్సోహమ్' అనేది జపించే మంత్రం కాదు. ఇది కేవలం విచారణ ద్వారా అనుభవానికి రావాలి. ఈ అనుష్ఠానం అన్నిటినీ మరచి చేయాలి. అంటే ఈ దేహాన్నీ కాలాన్నీ అధిగమించాలి. సత్యమనేది అనుభవించేది. ధర్మము ఆచరింపబడేది. ధ్యానం నీ స్వభావమై వున్నదని గుర్తించాలి. జనించి, గతించే ఈ జగత్తులో, అనుక్షణం మారిపోయే ఈ జగత్తులోనే దాగివున్న ఎన్నటికీ మారనటువంటి సత్యవస్తువుని గుర్తించి, అనుభవించాలి. అనిత్యమైన జగత్తుని ప్రకాశింపజేసే నిత్యవస్తువే పరమాత్మవస్తువు. దానిని గుర్తించాలంటే హంస ఎలాగయితే నీళ్లను వేరుచేసి, పాలనే గ్రోలుతుందో, అలా అనిత్యమైనదానిని విడిచిపెట్టి, నిత్యమైన పరమాత్మ వస్తువుని తెలుసుకోవాలి. ఆ పరమాత్మ వస్తువే 'నేను' అని అనుభవ పూర్వకంగా గుర్తించాలి.



ఇది జరగటానికి నిర్మల అంతఃకరణ కావాలి. మనస్సు ప్రవృత్తి మార్గం నుండి నివృత్తి మార్గానికి వెళ్ళాలి. ఇది ఏదో ఒక చోట కూర్చుని ధ్యానం చేస్తే వచ్చేది కాదు. ఎక్కడ వున్నా, ఏ పరిస్థితులలో వున్నా, ఎవరి నిష్ఠను వారే కాపాడుకోవాలి అనే కోరిక, దృఢ నిశ్చయం నీకు వుండాలి. అప్పుడు వాచ్యార్థంలోని జీవుడే, లక్ష్యార్థ సాధన చేయగా, చేయగా లక్ష్యార్థ స్వరూపుడు తానే అవుతాడు.

ఎంతో సాధన చేస్తూ ఇంత జ్ఞానం పొందినవారు కూడా ఎందుకింత చికాకు పొందుతున్నారు? ఎందుకంటే, నీవు చేసే సాధన ఇంకా పటిష్టం కావాలి. పెరుగయితే తోడుకుంది కానీ, దాని నుండి వెన్న రావాలి కదా! మనస్సు సాధన చేయగా చేయగా, గురుమూర్తి ప్రసాదించిన లక్ష్యార్థంతో రాపిడి పెట్టగా, పెట్టగా మనస్సు తద్రూపం

దాల్చవచ్చు. దానిని మళ్ళీ నీటితో కలిపి మజ్జిగగా చేసి, బాగా చిలికితే వెన్న బయటకు వస్తుంది. అప్పుడా వెన్న నీళ్ళలోగాని, మజ్జిగలోగానీ, దేనిలోనూ కరగదు. అదే విధంగా లక్ష్యార్థ రూపం చెందిన మనస్సుతో నిరంతరం విచారణతో మథిస్తే, మనస్సు యొక్క చాంచల్యం పూర్తిగా విడి, నీలోనే దాగి వున్న జ్ఞానమనే నవనీతం బయటపడిననాడు, ఇక నువ్వు ఎక్కడ వున్నా, నీలో మార్పు వుండదు.

ఇట్టి సాధనకు ఉపక్రమించి, సిద్ధి పొందటానికి కావలసిన అఖండ భక్తి, జ్ఞాన, వైరాగ్యములను, అఖండ సాధనా సంపత్తిని ప్రసాదించి గురుపాదుకలు సర్వదా కాపాడుగాక! సుఖీభవ! సుఖీభవ!!

## హైదరాబాదు శాఖలో కార్యక్రమాలు

జూన్ 2018

08 శుక్రవారం - శ్రీగురుదశమి, సాయంత్రం 5గం॥30 నిలకు శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్తసమారాధన.

28 గురువారం - నిజ జేష్ఠ పౌర్ణమి, సాయంత్రం 5-30ని॥ శ్రీ సద్గురు పాద పూజ, భక్తసమారాధన.

జూలై 2018

08 ఆదివారం - శ్రీగురుదశమి - ఉదయం 11గం.లకు శ్రీ సద్గురు పాద పూజ, సత్సంగం, భక్తసమారాధన.

23 సోమవారం - తొలి ఏకాదశి, సాయంత్రం 5-30ని॥ శ్రీ సద్గురు పాద పూజ, సత్సంగం, భక్త సమారాధన.

27 శుక్రవారం - ఆషాఢ (గురు) పౌర్ణమి, సాయంత్రం 5-30గం॥లకు శ్రీ సద్గురుపాద పూజ, సత్సంగం, భక్త సమారాధన.

# త్రిపురా రహస్యం

(గత సంచిక తరువాయి)

## జ్ఞాన ఖండం

- రమణ ప్రసాద్

ప్రశ్న - ఈ భ్రమ ఎందుకు కలుగుతోంది?

సమాధానం - వేదాంతాన్ని, గురూపదేశాన్ని విన్నా, మననం చేసినా, తమ ఆత్మను వారు అంతర్ముఖులై ఆత్మ స్వరూపాన్ని తెలుసుకొని ధ్యానించటం లేదు. వారి దృష్టి బాహ్య విషయాలపై ఉండటం వల్ల వారికి అంతర్దృష్టి, ధ్యానం కలగటం లేదు. పరిచ్ఛేదా భాసమే భేదాభాసం - అంటే, ఆత్మకంటె భిన్నంగా అనాత్మ వున్నట్లు కనపడుతుంది. దీనినే అవిద్య, జడశక్తి, శూన్యము, ప్రకృతి,తమస్సు అనే పేర్లతో పిలుస్తున్నాం.



ప్రశ్న - మనస్సు, ఆత్మ ఒకటే అయితే, ప్రమాత, ప్రమాణము అనే భేదం ఎలా కుదురుతుంది?

సమాధానం - ఆవరించే ఆకాశంలో వున్న జడశక్తిని గ్రహించినప్పుడు మనస్సును "ప్రమాణము" అనీ, దానిలోనే ఉన్న చిచ్ఛక్తిని గ్రహించే సమయంలో 'ప్రమాత'అనీ జీవుడనీ వ్యవహరిస్తున్నాం. ఆకాశం చేత ఆవరింపబడిన పరమాత్మనే పంచభూతాలు ఆవరిస్తాయి. ఈ పంచభూతాలతో ఆవరింపబడినప్పుడు దేహాత్మ భావన కలుగుతుంది. అయినా చితి తన స్వరూపాన్ని వదలదు. దీపాన్ని కుండలోఉంచినా అది వెలుగుతూనే ఉంటుంది కదా! అలాగే మన దేహాలలో ఉన్న ఆత్మ, దేహాదులతో కప్పబడినా లోపల ప్రకాశిస్తూనే ఉంటుంది. చిల్లుల కుండలోని దీప కాంతి చిల్లులగుండా బయటకు ప్రసరించినట్లే, ఆత్మ ప్రకాశం నేత్రాలు, చెవులు మొదలైన ఇంద్రియాలద్వారా వెలుపలికి ప్రసరిస్తుంది. తాను మాత్రం పైకి కనపడకుండా గూఢంగా ఉంటుంది. పరశురామా! మనస్సంటూ విడిగా లేదు. ఆత్మే మనస్సు. చంచలమైన చితి మనస్సు; నిశ్చలమైనచితి ఆత్మ. చితి ఎప్పుడూ ప్రకాశిస్తూనే

వుంటుంది. అందువలన అది సత్యమే. ఇతరాపేక్ష లేకుండా ప్రకాశించేది సత్యం. ఇతరాపేక్షతో ప్రకాశించేది అసత్యం. చితి ప్రకాశం లేకపోతే ఏదీ ఉండదు. జగద్విషయ జ్ఞానం భ్రమాత్మకమే. చిదాత్మ జ్ఞానం కలిగే వరకు లోక జ్ఞానం భ్రమాత్మకమే.

## 19వ అధ్యాయం

పరశురాముడు: బుద్ధిభేదాన్ననుసరించి జ్ఞాన పరిపాకంలో భేదం వుంటుందా? జ్ఞానం అంటే స్వాత్మ భాసించటమే కదా! ఈ జ్ఞాన రూపమైన మోక్షం అందరూ పొందదగినది కదా! మరి సాధనాలలో కూడా భేదాలు ఉన్నాయా? ఇది ఎలా సమంజసమో తెలియజేయండి.

దత్తాత్రేయుడు: జ్ఞాన సాధనాలలో భేదం లేదు. సాధనలలో ఉండే తరతమ భావాన్ని బట్టి, ఫలప్రాప్తిలో భేదం ఉంటుంది. సాధన పరిపూర్ణంగా వుంటే అనాయాసంగా ఫలం లభిస్తుంది. జ్ఞానం స్వతఃసిద్ధము. విజ్ఞానం అంటే చైతన్యమే. అది ఎప్పుడూ స్వప్రకాశమే. నిత్య ప్రకాశమైనదానికి సాధనతో పని ఏముంటుంది? స్ఫటికంతో చేసిన పెట్టెలో (భరిణలో) ఉన్న మణిలాగా, స్వచ్ఛమైన చైతన్యం ప్రకాశిస్తూ ఉంటుంది. ఆ స్ఫటికంపై మాలిన్యం పేరుకొన్నప్పుడు మణి కనుపడదు. అనేక వాసనలు చిత్తాన్ని కప్పి ఉన్నప్పుడు అది ప్రకాశించదు. అప్పుడు మనోనిరోధం అనే నీటి ధారలతో అజ్ఞానం అనే బురదను కడిగివేయాలి. శ్రవణ మననాదులచే తాదాత్మ్యభావాన్ని వదిలించాలి. అందువలన వాసనానిరోధానికే సాధనం అవసరం. జ్ఞానానికి సాధన అవసరం లేదు. ఈ వాసనలు మూడు- 1. అశ్రద్ధ వాసన; 2. కర్మ వాసన; 3. కామవాసన.

సర్వ సాధన సంపత్తికి మూలమైనది ముముక్షత్వం. అది లేకపోతే శ్రవణమననాదులు అపరోక్షజ్ఞానాన్ని యీయలేవు. ముముక్షత ఎంత తీవ్రమైతే అంత త్వరగా ఫలం లభిస్తుంది. దీనినే 'తత్వరత' అంటారు.

పరశురాముడు: మీరు సత్సంగం, ఈశ్వరానుగ్రహం, విషయాలయందు దోషదృష్టి- ఈ మూడూ మోక్ష కారణాలు అని అన్నారు. వీటిలో ప్రధానమైనది ఏది?

-సశేషం

# పూజ్యశ్రీ మాతాజీవారి అమెరికా పర్యటన 2018

22-6-2018 శుక్రవారం తెల్లవారుజామున 4-30 ని॥. హైదరాబాదు రాజీవగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బయలుదేరి, దుబాయి మీదుగా అమెరికా దేశంలో చికాగో నగరంలో అక్కడి కాలమానం ప్రకారం జూన్ 22వ తేదీ మధ్యాహ్నం 3-30ని॥లకు చేరతారు.

22-6-18 మరియు 23-6-18 చికాగోలో వుండి అక్కడ సత్సంగీయులతో ప్రార్థన, సంకీర్తన జరుపుతారు.

24-6-18 ఉదయం అనుష్ఠానము, తీర్థ ప్రసాదములు పూర్తిచేసుకుని బయలుదేరి, షాంపైన్ (ఇల్లినోయీస్) వెళ్ళి అక్కడ శ్రీగురుదేవులను దర్శించుకుని, ప్రసాదం తీసుకుని సెంట్‌లూయిస్ (మిజూరీ) చేరుకుంటారు.

25-6-18 సెంట్‌లూయిస్‌లో రెండుపూటల ప్రార్థన, సంకీర్తన, సత్సంగము అక్కడి భగవద్భక్తులతో వుంటారు.

26-6-18 ఉదయం అనుష్ఠానము, తీర్థ ప్రసాదములు పూర్తిచేసుకుని బయలుదేరి, ఇండియానాపోలీస్ చేరుకుని అక్కడ సత్సంగం, ప్రసాదము తీసుకుని, డెట్రోయిట్ చేరుకుంటారు.

27-6-18 ఉదయం అనుష్ఠానము, తీర్థ ప్రసాదములు పూర్తిచేసుకుని ఓహాయెూ (కొలంబస్) చేరుకుంటారు.

28-6-18 ఓహాయెూ భక్తులతో కలసి ప్రాతఃకాల ప్రార్థన, సంకీర్తన, సత్సంగములతో వుంటూ,

29-6-18 ఓహాయెూలో కాళీప్రసాద్‌గారి గృహములో శ్రీసద్గురుదేవులకు పాదపూజ, సత్సంగము, సంకీర్తన, ప్రార్థన చేస్తారు.

30-6-18 ఓహాయెూ శివ శ్రీ ప్రియ వారి గృహములో అందరిభక్తులతో సత్సంగ కార్యక్రమములో వుంటారు. అమెరికాలో వున్న శ్రీబాబూ భక్తసమాజము వారందరూ ఈరోజుకు అక్కడకు చేరుకుంటారు.

1-7-18 ఆదివారం, 2-7-18 సోమవారం మరియు 3-7-18

మంగళవారం ఈ మూడురోజులూ అందరూ కలసి సత్సంగ కార్యక్రమాలన్నింటిలోనూ పాల్గొంటారు.

నిత్య కార్యక్రమములు - తెల్లవారుజామున 4గం. సుప్రభాతము, 4-30ని॥లకు ప్రబోధము; 5గం. ప్రార్థన (ధ్యానము, హారతులు, నారాయణోపనిషత్, భగవద్గీత, గీతామహాత్మ్యము, చిదానాందాష్టకము, హారతి). ఉదయం 6-30ని॥లకు తీర్థము, ప్రసాదాలు, అల్పాహారము. తిరిగి 9గం.లకు శ్రీసద్గురుపాదపూజ, ధ్యానము, సంకీర్తన, సత్సంగము. మధ్యాహ్నము 1గం. తీర్థప్రసాద వితరణము, విరామము. సాయంత్రము 4గం.లకు సంకీర్తన, సత్సంగము, ధ్యానము, ప్రార్థన, పూజ, మహానివేదన, మంగళహారతి. మహాప్రసాద వితరణ. శ్రీస్వామివారికి పవళింపు సేవ.

3-7-18 దీక్షావిరమణ. సాముహిక పూజలు.

4-7-18 రోజువారి దినచర్య. ఓహాయో లోనే వుంటారు.

5-7-18 గురువారం ఓహాయో నుండి బయలుదేరి న్యూజర్సీ వెడతారు.

6-7-18 శుక్రవారం, మరియు 7-7-18 శనివారం నాడు కూడా న్యూజర్సీలోనే అక్కడి భక్తులందరితో ధ్యానము, ప్రార్థన, సంకీర్తన, సత్సంగం.

8-7-18 ఆదివారం న్యూయార్క్ వెళ్ళి అక్కడి భక్తులతో వారి గృహములో సత్సంగ కార్యక్రమాలు జరుపుతారు.

9-7-18 సోమవారం ఉదయం అనుష్ఠానము, తీర్థ ప్రసాదములు పూర్తిచేసుకుని బయలుదేరి వాషింగ్టన్ డిసి చేరుతారు.

10-7-18 మంగళవారం, 11-7-18 బుధవారం, 12-7-18 గురువారం మరియు 13-7-18 శుక్ర వారం వరకూ ఆయా ప్రాంతములలో వున్న భగవద్భక్తులతో కలసి ప్రార్థన, ధ్యానము, సత్సంగములతో గడుపుతారు.

14-7-18 శనివారంనాడు అక్కడి నుండి బయలుదేరి దుబాయ్ మీదుగా ఇండియా (హైదరాబాద్‌కు)వస్తారు.

# 2018 జూన్ మరియు జులై నెలలో శ్రీ మాతాజీవారి కార్యక్రమములు

**జూన్ 2018 ................**

7-6-18 గురువారం - అర్ధరాత్రి 12-30ని॥ తమిళనాడు ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో శ్రీసద్గురుధామ్ యాత్ర నుండి భక్తులందరితో కలసి శ్రీ మాతాజీ విజయవాడ చేరుకుంటారు. వెంటనే నంబూరు కాళీవనాశ్రమానికి విచ్చేస్తారు.

8-6-18 శుక్రవారం - శ్రీ గురుదశమి.

తెల్లవారుజామున 4-40ని॥ యాత్ర భక్తులందరూ శ్రీ రామలింగేశ్వర స్వామివారి సన్నిధిలో విఘ్నేశ్వరపూజ, మహాన్యాస పూర్వకంగా సామూహిక ఏకాదశ రుద్రాభిషేకాలు పూర్తిచేసుకుని, సుమారు 8-30 ని॥లకు యాత్ర కొరకు ఇంతవరకు ఆచరించిన మండలదీక్షకు శ్రీలక్ష్మీగణపతి హోమము, శ్రీగురుమంత్ర హోమము, సూర్యభగవానుని హోమము, శాంతి హోమములు, దీక్షా పూర్ణాహుతి, మంగళహారతితో పూర్తిచేసుకుని, తదుపరి సర్వదేవతా స్వరూపుడైన శ్రీ సద్గురుదేవులకు సామూహిక సద్గురుపాదపూజ, మంత్రపుష్పాదులు గావిస్తారు. అనంతరం భక్తసమారాధన.

10-6-18 ఆదివారం - పెద నిండ్రకొలనులో యాత్రపూర్తిచేసి వచ్చినందుకుగాను ఏకాహము.

11-6-18 సోమవారం - శ్రీ సద్గురుదేవులకు పాదపూజ, భక్త సమారాధన.

12-6-18 మంగళవారం - పావులూరు ఆశ్రమ శాఖలో ఏకాహము.

13-6-18 బుధవారం - ఏకాహం విరమణ హారతి.

ఆశ్రమం నుండి చిన్న మంగళాపురం (శ్రీకాకుళం జిల్లా) ప్రయాణము

14, 15, 16 తేదీలలో చిన్నమంగళాపురంలో శ్రీ బంకి లక్ష్మణమూర్తిగారి ఆధ్వర్యంలో సత్సంగం, ప్రార్థన, సంకీర్తన, శ్రీసద్గురుపాదపూజ, భక్తసమారాధన జరుగును.

16-6-18 శనివారం ఉదయం 11-18ని॥లకు దైవ ప్రతిష్ఠ.
17-6-18 ఆదివారం - తిరిగి నంబూరు కాళీవనాశ్రమానికి ప్రయాణం.
20-6-18 బుధవారం - అమెరికా వెళ్ళుటకు ప్రయాణమై హైదరాబాదుకు చేరతారు.
22-6-18 శుక్రవారం - హైదరాబాద్ శాఖనుండి రాత్రి 1-30 నిలకు విమానాశ్రయానికి బయలుదేరుతారు. తెల్లవారుజామున 4-30 ని॥ అంతరాష్ట్రీయ విమానాశ్రయం నుండి అమెరికా విమానము.

**జులై 2018** ..........................................................

15-7-18 ఆదివారం - అమెరికా నుండి రాజీవ్‌గాంధీ అంతరాష్ట్రీయ విమానాశ్రయంలో రాత్రి 8-15ని॥లకు విమానం దిగి, హైదరాబాద్ ఆశ్రమశాఖకు సుమారు రాత్రి 10గం.లకు చేరుకుంటారు.
16-6-18 సోమవారం - హైదరాబాద్ శాఖలోని కార్యక్రమాలలో పాల్గొంటారు.
17-7-18 మంగళవారం - తిరిగి నంబూరు కాళీవనాశ్రమానికి చేరుకుంటారు.
22-7-18 ఆదివారం - శ్రీ పరాశర ప్రసాద్‌గారి సహస్రచంద్రోదయ కార్యక్రమంలో పాల్గొంటారు.
23-7-18 సోమవారం - తొలి ఏకాదశి, శ్రీసద్గురుపాదపూజ పూర్తిచేసుకుని, అడవికోలనుకు బయలుదేరుతారు. అక్కడ సాయంత్రం 5గం. నుండి రాత్రి 8గం. వరకు సత్సంగ సమావేశంలో పాల్గొంటారు.
24-7-18 మంగళవారం - అడవికోలనులో శ్రీసద్గురుపాదపూజ మరియు సాయంత్రం 5 - రా. 8 గం. సత్సంగం 27-7-18 శుక్రవారం - శ్రీగురుపూర్ణిమ (ఆషాఢపూర్ణిమ). సత్సంగము, శ్రీసద్గురుపాదపూజ, చంద్రగ్రహణము, మరియు చాతుర్మాస్య దీక్ష ప్రారంభము.
29-7-18 ఆదివారం - శ్రీ మాతాజీ చెన్నై వెడతారు.
31-7-18 మంగళవారం - అక్కడ నుండి తెల్లవారుజామున 5-31ని॥ విమానంలో లండన్‌కు బయలుదేరుతారు. (యూరప్ యాత్ర)

## శుభాభినందనలతో ...




INDIGENEOUS anadig MAKE
CAKT-02, CAKT-05, CAKT-06 & TAK-011-03
ENGINE ROOM INSTRUMENTATION FOR EKM SUBMARINE
INDIGENOUS INSTRUMENTS FITTED ON
• INS SINDHUKESRI
• INS SINDHUGHOSH
• INS SINDHUSHSTRA
• INS SINDHURAJ
• INS SINDHUKIRTI
• INS SINDHUVIR
• INS SINDHUVIJAY
anadig systems

# వార్తాలహరి

ఏప్రియల్‌లో జరిగిన శ్రీ మాతాజీ కార్యక్రమముల వివరములు -

1-4-18 ఆదివారం శ్రీకాళీవనాశ్రమము నంబూరులో శ్రీసమర్థ సద్గురు మాసపత్రికకు ఎన్నో సేవలను అందించిన శ్రీ బులుసు కామేశ్వరరావుగారు సద్గురుసాయుజ్యం పొందిన సందర్భంగా, శ్రీసద్గురుపాదపూజ, సత్సంగం, భక్త సమారాధన జరిగాయి. శ్రీ మాతాజీ ఆ కార్యక్రమాలలో పాల్గొని, వారు అందించిన సేవలను గురించి ప్రశంసించారు. అమ్మ మాట్లాడుతూ "కామేశ్వరరావుగారు ఈ ఆశ్రమమునకు 1981లో కుటుంబంతో సహా వచ్చారు. వారి జీవితంలో ఎన్నో ఆరోగ్య సమస్యలు ఎదురైనా కూడా, గురుదేవుని యెడల అచంచల విశ్వాసముతో యిక్కడే వున్నారు. ఎట్టి మార్పులు వచ్చినా వారిది ఒకటే మాట 'శ్రీబాబూజీ దయ'. ఏ భక్తుడైతే చెరగని విశ్వాసంతో వుంటాడో, అట్టి వానిని నేను కూడా వదలను - అని శ్రీకృష్ణ భగవానుడు భగవద్గీతలో చెప్పివున్నాడు కదా.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।

మామేవైష్యసి యుక్త్వైవం ఆత్మానం మత్పరాయణః ॥ (గీత 9/34 శ్లో॥)

శ్రీబాబూజీ వారు చెబుతూ వుండేవారు. మనది మార్జాల కిశోర న్యాయమని. 'పిల్లి తన పిల్లలను తానే ఏడు చోట్లకు తిప్పుతుంది ఎలా? తల్లిపిల్లి తన నోటితో పట్టుకుని పిల్లి పిల్లకు తన పళ్ళతో ఎటువంటి గాయము తగలకుండా సురక్షిత ప్రాంతమున దాచుకుంటుంది. ఆ పిల్లిపిల్ల కూడా తల్లిని విడిచి వెళ్ళదు. అలాగే మనకు ఆశ్రయమిచ్చిన గురుభగవానుడు మనలను విడువడు. అటువంటి భాగ్యమును పొందినారు మన గురుభక్తులు శ్రీ బులుసు కామేశ్వరరావుగారు" అన్నారు.

2-4-18 సోమవారం - శ్రీ మాతాజీ కొంతమంది భక్తులతో కలసి ఆశ్రమమం నుండి బయలుదేరి, రాత్రికి విశాఖపట్నం శ్రీ దాసరి ఆనంద్‌గారింటికి చేరుకున్నారు.

3-4-18 మంగళవారం - ఆనంద్‌గారింట్లో ప్రార్థన, తీర్థప్రసాదములు ముగించి, శ్రీ సంపత్ వినాయకుని దర్శనం చేసుకుని, శ్రీ సాయినాన్న

గారి శిష్యులు వారి గృహమునందు సాయంత్రం 5గం. నుండి సంకీర్తన, సత్సంగం జరిపి ప్రసాదం తీసుకున్నారు.

4-4-18 బుధవారం - ప్రార్థన, సంకీర్తన, తీర్థప్రసాదములు ముగించి, శ్రీ మాతాజీ రాత్రి 9గం. డా॥దుర్గారావు గారి 'ఒయాసిస్' హాస్పిటల్ శాఖ ప్రారంభోత్సవం జరిపి, శ్రీసద్గురుపాదపూజ చేయించారు.

5-4-18 గురువారం - శ్రీదాసరి బ్రహ్మయ్య (ఆనంద్)గారి స్వగృహము నందు 9గం. త్రయాహ్నిక సత్సంగ దీక్ష శ్రీ విఘ్నేశ్వర పూజతో శ్రీమాతాజీ మొదలు పెట్టించారు. పుణ్యాహవాచనము, కలశస్థాపన, శ్రీగురుదేవులకు, శ్రీలక్ష్మీ సరస్వతీ కాళికా పరమేశ్వరీ స్వరూప శ్రీచక్రరాజరాజేశ్వరీ దేవతకు షోడశోపచార పూజ, హారతి, మంత్రపుష్పాదులు చేశారు. 11-30ని॥ నుండి శ్రీనివాస రామానుజదాసు గారు ॥ఆర్తోజిజ్ఞాసురర్థార్థీజ్ఞానీచ భరతర్షభ॥ గురించి, 'ఆర్తుడు' శ్రీమద్భాగవతంలోని గజేంద్రోపాఖ్యానం చేశారు. ఆ సాయంత్రం శ్రీగురువాయురప్పన్న గుడిలో 5గం.లకు సంకీర్తన, 6గం. నుండి సత్సంగము జరిగినవి. ముందుగా శ్రీమాతాజీవారు 'సత్సంగము' గురించి విశేష భావనను బోధించారు.

శ్రీ జపమాలా ప్రసాదగారు 'మాండుక్యోపనిషత్తు' గురించి చెప్పారు. ప్రార్థన, ప్రసాద వితరణ జరిగినది.

6-4-18 శుక్రవారం - తెల్లవారుజామున 4గం. సుప్రభాతసేవ, 4-30ని॥లకు శ్రీమాతాజీవారి ప్రబోధము, ప్రార్థన (ధ్యానము, హారతులు, నారాయణోపనిషత్తు, భక్తియోగము, గీతామహాత్మ్యము, చిదానందాష్టకము) హారతి. 8గం.లకు శ్రీలలిత పారాయణ, శ్రీపాదపూజ, కలశరూపంలో వున్న శ్రీ జగన్మాతకు కుంకుమ పూజ, శ్రీలక్ష్మీగణపతి, శ్రీలలిత అష్టోత్తర నామాలతో బ్రహ్మశ్రీ కొండూరి రామసుబ్రహ్మణ్యం గారి (రామచంద్రాపురం) నేతృత్వంలో హోమం జరిగినది. 11-30ని॥ల నుండి శ్రీనివాసరామానుజదాసు గారు 'జిజ్ఞాసువు' శ్రీమద్భాగవతంలో ఉద్ధవుని గురించి వ్యాఖ్యానించారు. సాయంత్రం 5గం. నుండి శ్రీ గురువాయురప్పన్న గుడిలో సంకీర్తన, 6గం. సత్సంగం. ముందుగా శ్రీ రామానుజదాసుగారి ప్రవచనం, శ్రీ అరుంధతీ ప్రసాదగారి భాషణ. తదుపరి 7గం. లకు శ్రీమాతాజీవారు సంకీర్తన గురించి బోధను

అందించారు. ప్రార్థన, తీర్థ ప్రసాదాలతో ఆనాటి కార్యక్రమం ముగిసినది.
7-4-18 శనివారము - ప్రాతఃకాలం 4గం. సుప్రభాతం, 4-30ని॥ శ్రీమాతాజీ ప్రబోధము, ప్రార్థన. ఉదయం 9గం. 11సార్లు శ్రీ హనుమాన్‌చాలీసా పారాయణ, శ్రీ జగన్మాతకు, శ్రీసద్గురుదేవులకు పాదపూజ, శ్రీగురునామము, పురుషసూక్తము, శ్రీసూక్తములతో హోమము ఎంతో దివ్యంగా జరిగినవి. 11-30గం. దాసుగారు తమ ప్రవచనం అర్థార్థీ శ్రీమద్భాగవతంలోని ధృవునితో పోల్చి చెప్పారు. సాయంత్రం 5గం. శ్రీగురువాయురప్పన్న గుడిలో సంకీర్తన, సత్సంగములో శ్రీరామానుజదాసుగారి ప్రవచనము, శ్రీ కాళీమాత, శ్రీ బాలసుబ్రహ్మణ్యంగారు శ్వేతాశ్వరోపనిషత్ గురించి, ఆదిశంకరాచార్యులవారి గురించి చెప్పారు. రాత్రి 7గం. నుండి శ్రీ మాతాజీ శ్రీగురుతత్త్వం గురించి బోధించారు.
8-4-18 ఆదివారం - ప్రాతఃకాలం 4గం. సుప్రభాతం, 4-30ని॥ శ్రీమాతాజీ ప్రబోధము, ప్రార్థన. శ్రీస్వామిపాదపూజ, శ్రీ రుద్రాభిషేకము, జగన్మాత ఆరాధన, కలశ ఉద్వాసన, మంగళహారతి. శ్రీ దాసుగారు జ్ఞానిని గురించి మాట్లాడుతూ శ్రీమద్భాగవతంలోని ప్రహ్లాదోపాఖ్యానం జరిగినది. శ్రీ సద్గురునామములతో, వాస్తు, నవగ్రహ హోమము, హోమపూర్ణాహుతి జరిగినవి. 10గం.లకు శ్రీ గురువాయురప్పన్న గుడి కళ్యాణ మండపమునందు సామూహిక శ్రీచక్రార్చన, కుంకుమ, శ్రీ పాదములకు పూజలు జరిగినవి. తదుపరి తీర్థప్రసాదములు, మహా ప్రసాద వితరణ ఎంతో వైభవముగా జరిగినవి. ఆ సంస్థవారు శ్రీ మాతాజీవారిని మరల మరల రమ్మనమని, ఇక్కడకు మీరెప్పుడు వచ్చినా సత్సంగ కార్యక్రమములు చేయాలని ప్రార్థించారు.

శ్రీబాబూజీ మహరాజ్‌వారి అవతార సమయంలో ఇక్కడ వీరింట్లోనే వుండేవారు. శ్రీవారి సత్సంగములు, పూజలు ఎంతో వైభవమును పొందిన క్షేత్రమని ఎందరెందరో భక్తులు ఈ సత్సంగమునకు వచ్చివున్నారు.
మధ్యాహ్నం 3గం.లకు అక్కడి నుండి బయలుదేరి శ్రీమాతాజీ వారు రాత్రి 12గం.లకు శ్రీకాళీవనాశ్రమానికి చేరుకున్నారు.

9-4-18 సోమవారం - ఆశ్రమంలో నివాసముంటూ అనేక సేవలను అందిస్తూ శ్రీ మావులేటి నారాయణరాజు (పండు)గారు శ్రీగురుసాయుజ్యమును పొందిన సందర్భంగా, శ్రీసద్గురుదేవులకు పాదపూజ, సత్సంగము, భక్తసమారాధన జరిగినవి. ఆనాటి అన్ని కార్యక్రమాలలో పాల్గొన్న శ్రీమాతాజీ రాజుగారి గురించి మాట్లాడుతూ "పాంచభౌతిక దేహము వచ్చింది అదే తిరిగి పోయింది. ఇక లేదు. కానీ ఆ దేహంలో ప్రాణం పోయిన తరువాత కొంత వరకు ఎదుట కూర్చుని మనమందరమూ భగవద్గీత పారాయణ, భగవన్నామము మనమందరమూ చేస్తున్నాము. కానీ ఆ శరీరము, వారి గుర్తులు వచ్చినప్పుడు మనమేమనుకుంటున్నాము? మనకు ఎదురుగా పెట్టుకుని కూడా ఇకలేరు, ఇక వుండరు అనుకుంటున్నాము. ఇప్పుడు మన ఎదుట వున్నది ఎవరు? మరి ఏది వున్నా లేదనుకుంటున్నాము. అసలు అందరిలో సర్వకాలము వ్యాపకమై వున్నది, ఇంద్రియాలకు అగోచరమైనది, ఈ శరీరముకు ఆధారమైనది ఒకే ఒకటున్నది. అదే తాను. ఇన్నాళ్ళూ ఈ దేహానికి ఆధారమై వున్నదంటే ఈ ఒక్క దేహానికి మాత్రమేనా? కాదు కాదు. అలా అనుకుంటే చాలా పొరపాటు. 'సర్వ శరీరస్థ చైతన్య బ్రహ్మా ప్రాపకో గురురుపాస్యః' అంటున్నది నిరాలంబోపనిషత్. అంటే సర్వ శరీరములలో 'స్థ' వున్న చైతన్య బ్రహ్మమును 'ప్రాపకః' పొందుటే, అగుటే 'గురురుపాస్యః' గొప్ప ఉపాసన. అట్టి చైతన్యమే తాను. ఇదీ సద్గురువులను ఆశ్రయిస్తే మనకు సత్యమైన అనుభూతిని ప్రసాదిస్తారు" అని శ్రీమాతాజీ తమ ప్రసంగాన్ని ముగించారు.

తిరిగి మధ్యాహ్నం 3గం.లకు బయలుదేరి శ్రీమాతాజీ కాకినాడలో చక్రధర ప్రసాద్‌గారి నూతన గృహములో జరుగుతున్న సంకీర్తన ఏకాహంలో రాత్రి 8గం.లకు చేరుకున్నారు. రాత్రి 10గం.లకు సంకీర్తన చేశారు.

10-4-18 మంగళవారం - ప్రార్థన, 11సార్లు హనుమాన్‌చాలీసా పారాయణ, సంకీర్తన, ఏకాహమనకు మంగళవారం హారతి జరిగినది. 11గం.లకు శ్రీసద్గురుపాదపూజ, మహాప్రసాద వితరణ జరిగినవి. తిరిగి మధ్యాహ్నం 3గం.లకు మోహనీ సుబ్బారావుగారింటికి వారి కుటుంబ

సభ్యులనందరినీ ఆశీర్వదించి, కాకినాడ నుంచి బయలుదేరి, నంబూరు కాళీవనాశ్రమానికి రాత్రి 9-30ని॥లకు చేరుకున్నారు.

11-4-18 బుధవారం. - విరామం

12-4-18 గురువారం - తెల్లవారుజామున 4-30గం.లకు బయలుదేరి గూడవల్లి మైత్రేయ ఆశ్రమమునకు వెళ్ళి అక్కడ జరుగుతున్న సప్తసప్తాహమునకు మంగళహారతులిచ్చి, అక్కడి భక్తులందరిని ఆశీర్వదించినారు. తిరిగి ఉదయం 8-30గం.లకు బయలుదేరి నంబూరు ఆశ్రమానికి విచ్చేసి, శ్రీమతి భాగ్యలక్ష్మి సద్గురుసాయుజ్యం పొందిన కారణంగా శ్రీసద్గురుదేవులకు పాదపూజ, సత్సంగం, భక్తసమారాధన జరిగాయి వాటిలో పాల్గొన్నారు. శ్రీమాతాజీ మాట్లాడుతూ 'అనాయాసేన మరణం, వినా దైన్యేన జీవనం, దేహాన్తే తవ సాయుజ్యం దేహిమే పరమేశ్వరా!' అన్నట్లుగా ఆ అమ్మాయి చాలా తక్కువ వయస్సులోనే భగవంతుణ్ణి చేరుకున్నది అంటే ఎంత పుణ్యం చేసుకున్నదో మరి! చెప్పకుండా వచ్చేది మరణం. అందులోనూ మరీ చిన్న వయస్సు. అయినా పెద్దల ఆశీస్సులతో ఎన్నెన్నో మంచి మంచి కార్యాలు చేశారు ఆ అమ్మ. పుట్టినిల్లు పురుషోత్తంగారు శ్రీ బాబూజీ శిష్యులు. అత్తవారిల్లు ఇక చెప్పనవసరమే లేదు శ్రీ పాండుగారు శ్రీ బాబూజీ అంతరంగిక భక్తులు. అటువంటి పెంపకంలో పెరిగింది భాగ్యలక్ష్మి. ఆమె భాగ్యమే భాగ్యము! కర్మతీరిపోతే ఇక వుండలేడు జీవుడు. శరీరం పడిపోతుంది. శరీరి ఆ అనంతంలో లీనమైపోతాడు. భాగ్యలక్ష్మి శ్రీగురుదేవునిలో లయించినది" అన్నారు.

13-4-18 శుక్రవారం - గుంటూరు శ్రీ ప్రసాద నిలయంలో సంకీర్తన ఏకాహం 10గం. శ్రీమాతాజీ మొదలు పెట్టారు. అమ్మ తెల్లవార్లూ సంకీర్తన చేస్తూనే వున్నారు. సంకీర్తనకు వచ్చిన అందరమూ శ్రీబాబూజీ అవతార సమయంలో శ్రీ సద్గురుదేవులను దర్శించినవి, విన్న బోధలను, దివ్యస్మృతులను నెమరు వేసుకున్నాము. ఎందుకంటే శ్రీబాబూజీ గుంటూరులో శ్రీకాళీవనాశ్రమ ప్రవేశమునకు ఇక్కడి నుండే వచ్చారు. అంతవరకూ గుంటూరులో వీరింట్లోనే వుండేవారు. వీరు భక్తులందరికీ ఎంతమంది వచ్చినా, చిరునవ్వుతో ఆదరించి, కడుపు నింపారు. అదే శ్రీబాబూజీ వారి అనుగ్రహము.

14-4-18 శనివారము - శ్రీ హనుమాన్‌చాలీసా పారాయణ 11సార్లు, సంకీర్తనకు హారతిచ్చి, మహాప్రసాదం తీసుకుని ఆశ్రమానికి చేరుకున్నారు.
16-4-18 సోమవారం - ట్రస్ట్ మీటింగ్. ఇక్కడి నుండి బయలుదేరి హైదరాబాద్ వెళ్ళారు.
17-4-18 మంగళవారం - డాక్టర్స్ చెకప్.
18-4-18 బుధవారం - బ్రాంచ్‌లోనే ప్రార్థన, సంకీర్తన, సత్సంగములతో వున్నారు.
19-4-18 గురువారం - హైదరాబాద్ నుండి నంబూరు ఆశ్రమానికి వచ్చారు.
20-4-18 శుక్రవారం - శ్రీ శంకరజయంతి, శ్రీసద్గురుదేవులు బృందావన ప్రతిష్ఠావార్షికోత్సవము.
సత్సంగం, శ్రీ సద్గురుదేవుల పాదపూజ, భక్తసమారాధన జరిగినవి. సత్సంగమునకు ముందుగా శ్రీ అమ్మ గురు పరంపర గురించి శ్రీగురుదేవులు ప్రసాదించిన వాక్యములను గురించి చెప్పారు. తరువాత శ్రీ సుషుమ్న ప్రసాద వారు ఆది శంకరాచార్యుల వారి గురించి చెప్పారు.
21-4-18 శనివారం - అంబాజీపేటలో త్రయాహ్నిక సత్సంగములు - శ్రీమాతాజీవారు తెల్లవారుజామున 4గం. బయలుదేరి అంబాజీపేట 7-30ని॥ చేరినారు. అక్కడ శ్రీ బాబూరావుగారి పిల్లల చేత (నగేష్ ఫ్యామిలీ) విఘ్నేశ్వర పూజ, సత్సంగ సంకల్పము కలశ స్థాపన, శ్రీచక్ర జగన్మాత పాదపూజ, లలిత పారాయణ. శ్రీరామానుజదాసుగారు 'ద్వాదశ మంజిరికా స్తోత్రం' గురించి ప్రసంగించారు. ఆ సాయంత్రం శ్రీ కన్యకాపరమేశ్వరీ గుడిలో 5గం. నుండి సంకీర్తన, సత్సంగముల రామానుజదాసువారి ప్రవచనము, శ్రీ మాతాజీవారు మాట్లాడుతూ ... శ్రీబాబూజీవారు శ్రీకన్యకపరమేశ్వరీ గుడి కట్టడానికి శంకుస్థాపనకు ముందు అందరినీ కలసి అమ్మవారి తత్త్వాన్ని గురించి బోధించిన విషయాన్ని అందరికీ గుర్తుచేశారు.
22-4-18 ఆదివారం - 4-30గం. సుప్రభాతం, ప్రార్థన. ఉదయం 9గం.లకు శ్రీ స్వామి పూజ, 11 సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణ, శ్రీరామానుజదాసువారి ప్రవచనము, తీర్థ ప్రసాదములు. తిరిగి సాయంత్రం 5గం. గుడిలో సంకీర్తన, సత్సంగము

శ్రీరామానుజదాసుగారు, శ్రీ జపమాలా ప్రసాద మాట్లాడారు. శ్రీ మాతాజీవారికి ఆరోగ్యము సరిగా లేదు.

23-4-18 సోమవారం - 4-30గం. సుప్రభాతం, ప్రార్థన, పూజ, కలశ ఉద్వాసన, మంగళహారతి, ఆశీర్వచనము. 10గం.లకు గుడిలో సామూహిక కుంకుమ పూజలు, భక్త సమారాధన జరిగినది. అమ్మ రాలేదు.

24-4-18 మంగళవారం - శ్రీమాతాజీ తిరిగి నంబూరు ఆశ్రమానికి వచ్చారు.

25, 26, 27 (బుధ, గురు, శుక్ర వారాలు) తేదీలలో ప్రతిరోజూ- రాత్రి 7గం. ఆదిపూడిలో సత్సంగానికి హాజరయ్యారు.

29-4-18 ఆదివారం - శ్రీగురుపూర్ణిమ. సత్సంగంలో శ్రీమాతాజీ యాత్రకు వచ్చే భక్తులందరికీ మండలదీక్షను ప్రసాదించారు. ఇంకా తదితర గురుభక్తులు కూడా మాట్లాడారు. తరువాత శ్రీసద్గురుదేవులకు అభిషేకము, పూజ జరిగినవి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

30-4-18 సోమవారం - పాలూరి రమణప్రసాద్‌గారు గురుసాయుజ్యం పొందిన సందర్భంగా గురుపూజ, సత్సంగం, భక్తసమారాధన జరిగినవి. శ్రీమాతాజీ రమణగారి శివభక్తిని గురించి కొనియాడుతూ "వారు ప్రతిరోజూ బద్దకించకుండా 41 మండలాలు, ఆపైన 17 మండలాలు అంటే మెరసి 58 మండలాలు నిర్విరామంగా ఏకాదశ రుద్రాభిషేకాలు శ్రీరామలింగేశ్వరునికి చేస్తూ, చేస్తూనే అదే దృష్టిలో ఆ సదాశివుని చేరుకున్నారు" అని చెప్పారు.

## శ్రద్ధాంజలి

శ్రీబాబూజీ భక్తులు, ఆశ్రమవాసులు అయిన కంకణాల సాంబశివరావు గారు 26-4-2018 గురువారం నాడు శ్రీ సద్గురు సాయుజ్యం పొందారు. వీరి వయస్సు 59 సంవత్సరాలు. సద్గురు దేవులు వీరి ఆత్మకు శాంతిని ప్రసాదించెదరు గాక!

వీరి కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము.

# యోగవాశిష్ఠము

(గత సంచిక తరువాయి) - సుషుమ్నా ప్రసాద

## శిఖిధ్వజుని కథ

తన గురువైన వశిష్ఠ మహర్షి యెంతో రమణీయంగా వర్ణించిన శిఖధ్వజుని కథ విని, శ్రీరామచంద్రుడిలా ప్రశ్నించాడు "తమ మనసులను నిర్మూలంచేసుకొని, సంపూర్తిగా బ్రహ్మములో లీనమయినవారికి, కొంచెం సత్యమెలా మిగులుతుంది? యోగి మనసు రాయిలాగా చల్లగా వుండి, శరీరము కదలికలేని మట్టి ముద్దలా లేక చెక్కముక్కలా వున్నపుడు అతనిలో నేటికీ చిహ్నంగా ప్రధానమైన జీవాగ్ని యొక్క చిన్న కణం వుండటానికి క్కూడ ఆస్కారమెక్కడవున్నది?".



వశిష్ఠ మహర్షి యిలా సమాధానము చెప్పాడు, 'ఏ విధంగా పుష్పంగాని, ఫలంగాని బీజంలో అంతర్లీనమై వుంటుందో, అలాగే తెలివి కారణమైన సూక్ష్మమైన జీవకణం కాని లేక కించిత్తైన సత్త్వము కాని హృదయములో మిగిలివుంటుంది. చాలా ప్రశాంతంగా, చలనరహితమైన వొక శిలా ప్రతిమ లేక రాయిలా సమాధి స్థితిలో వుండే యోగి మేధస్సులో కదలిక వుంటుంది, జీవన్ముక్తుని మనసు నిర్మూలమైనా, సూక్ష్మదేహము మాత్రము పూర్తిగా నశించదు. అతని మనసు సుఖ, దుఃఖాలకు చలించదు. అతనికి యేవస్తువు పట్ల, విషయం పట్ల ఆరాటంకాని, కోరికగాని వుండవు, అతని మనసు శబ్ద స్పర్శ, రూప, రస, గంధముల నాకర్షించే వస్తువుల మధ్య వున్నప్పటికీ, అతనికి వాటిపట్ల వ్యామోహముకాని, విరక్తిగాని వుండవు, అతను నిరాసక్తంగా, నిర్వికారంగా వుంటాడు".

వశిష్ఠుడింకా యిలా చెప్పారు "ఓ రామా, విదేహ ముక్తిని పొందేంత వరకు రాజ్యపాలన చేసిన శిఖధ్వజ మహారాజు అడుగుజాడలలో నడవవలసింది. నీ రాజ విధులను నిర్వర్తించు, సమదృష్టి, సమతుల్యమైన మనసు కలిగివుండు, భోగాల మధ్య వున్నా, నిరాసక్తంగా వుండు, బాధల సుడిగుండంలో వున్నా, కలత చెందకుండా వుండాలి దేని పట్ల ప్రగాఢమైన అనుబంధముకాని, యే వస్తువు లేక విషయంపై, ఆరాటం వుండకూడదు. నీవు కష్టాల్లో, యిబ్బందుల్లో వున్నా, విచారించకు, నీవు దేనికీ చలించకూడదు. కర్మలు నిన్ను బంధించవు, నీవు ఆత్మ జ్ఞానమును పొంది, మోక్షమును సాధించు నీవప్పుడు నిత్యానందమును, వుదాత్తమైన శాంతిని పొందుతావు".

### ఇక్ష్వాకుని కథ

శ్రీరామచంద్రుడు వశిష్ఠునిలా ప్రశ్నించాడు, 'ఓ సర్వజ్ఞుడయిన మహర్షీ!

అహంకారము నశించి కేవలము ఆధ్యాత్మికత మాత్రమే మిగిలిన మనసు యొక్క లక్షణాలేమిటో తెలియజేయవలసింది".

వశిష్ఠ మహర్షిలా సమాధానం చెప్పాడు "ఎవరైతే మనసును, అహంకారమును సంపూర్తిగా రహితము చేసుకొంటారో అట్టి వారికి కోరికలు, భ్రాంతులు, గర్వము, అజ్ఞానము మున్నగు అశుద్ధ లక్షణాలేమి అంటవు. ఏ రకంగా సరస్సులోని నీరు తామరాకునంటదో, అలాగే ఆత్మ జ్ఞాన సంపన్నుడికెలాంటి అశుద్ధ లక్షణాలంటవు, అహంకారం తద్వారా సంక్రమించే అశుద్ధ లక్షణాలు సంపూర్తిగా నశించిన తర్వాత, ఆ వ్యక్తి ఆత్మయొక్క పవిత్రత, అతని ప్రశాంతమైన ముఖములోని బ్రహవర్చస్సులో ప్రస్ఫుటంగా గోచరిస్తుంది.

దివ్య లక్షణాలన్నీ అతని ముఖములో ప్రకాశిస్తుంటాయి, కామము, అనురాగమనే బంధాలు, విచ్ఛిన్నమవుతాయి, అన్ని పాపములు నశిస్తాయి, అట్టి వ్యక్తి కామ, క్రోధ లోభము మున్నగు చెడు లక్షణాలు, వాసనల నుండి విముక్తుడు, పంచేంద్రియములతని అదుపాజ్ఞలలో వుంటాయి.

"కష్టాలు, బాధలకతను విలక్షణంగా వుంటాడు, ఆనందమొస్తే, వుప్పొంగిపోడు. ఎలాంటి ప్రదేశంలోనైనా, యెలాంటి పరిస్థితిలోనైనా, అతను చెక్కుచెదరని ప్రశాంత మనస్కుడై వుంటాడు. అతనికందరి పట్ల సమత్వ దృక్పథం వుంటుంది, శరీరానికి బాధకలిగి, ఆ బాధతీవ్రత ముఖములో వ్యక్తమయినా, ఆతని మనసెలాంటి, వొడుదుడుకులు లేకుండా, ప్రశాంతంగా వుంటుంది. అతను దేవతలక్కూడా యిష్టుడవుతాడు, అట్టి వ్యక్తి యెవరిని యెదిరించడు. మనసు నొప్పించడు. అతనందరిచేత గౌరవింపబడి, ప్రేమింపబడుతాడు, ప్రపంచములోని మాయ, మోసముల కతడు చలించడు. సంపదకాని, పేదరికముగాని, వినోదముగాని, విపత్తుగాని, అతనిపై యెలాంటి ప్రభావము చూపలేవు, అన్నిటికీ, అతను విలక్షణంగా వుంటాడు. ఆత్మ జ్ఞానము ద్వారా పరమాత్మ సాక్షాత్కారము నొంది, ప్రాపంచిక కష్టాల నుండి, రక్షింపబడటానికి దోహదం చేస్తుంది, ప్రాపంచిక వ్యవహారములో మునిగి పోయిన వాడు శాపగ్రస్తుడు. ఆత్మజ్ఞానము ప్రాపంచిక విపత్కర పరిస్థితులలో వున్న వారికి దోహదం చేస్తుంది.

"సంసార సాగరము దాటి, జగత్తనే మహాసముద్రములో బాధాకరమైన జన్మ పరంపర యనే తరంగాలనధిగమించి, నిత్యానందమును పొందగోరే వారిలా విచారణ చేయాలి "నేనెవరిని" "ఈ ప్రపంచమేమిటి" 'బ్రహ్మము లేక పరమాత్మ స్వభావమేమిటి' 'ఈ భౌతిక సుఖాల వలన ప్రయోజనమేమిటి? ఇలాంటి విమర్శనాత్మకమైన విచారణ మోక్షమును పొందుటకు ఉత్తమమైన సాధనము.

- సశేషం

# శ్రీ కాళీగార్డెన్స్ ఆశ్రమంలో కార్యక్రమాలు

**జూన్ 2018**

08 శుక్ర - శ్రీ గురు దశమి, సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ.

12 మంగ - మాస శివరాత్రి., పావులూరు శాఖలో ఏకాహం

13 బుధ - అమావాస్య.

28 గురు - పూర్ణిమ (నిజ జేష్ఠ పూర్ణిమ), శ్రీ సద్గురు పాదపూజ

**జూలై 2018**

08 ఆది - శ్రీగురుదశమి, సత్సంగం, శ్రీసద్గురుపాదపూజ.

11బుధ - మాస శివరాత్రి , పావులూరు శాఖలో ఏకాహం.

13 శుక్ర - అమావాస్య

17 మంగ - దక్షిణాయన ప్రారంభం

23 సోమ - తొలి ఏకాదశి - శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన.

27 శుక్ర - ఆషాఢ గురు పౌర్ణమి, సంపూర్ణ చంద్ర గ్రహణం, సత్సంగం, శ్రీ సద్గురు పాద పూజ, భక్త సమారాధన, చాతుర్మాస్య దీక్షా ప్రారంభం.

## సమర్థ సద్గురు మాస పత్రిక సభ్యులకు విజ్ఞప్తి

ఈ క్రింద తెలిపిన సభ్యుల మాస పత్రిక చందా జూన్ 2018,జులై 2018 మాసాలలో ముగుస్తుంది. పత్రిక నిలిపివేసే ముందుగా మీ సభ్యత్వాన్ని పునరుద్ధరించుకొనండి.

జూన్ 2018 : AS 4166, 4736, 6654, 6713, 7054, 7275, 7282, 7385, 7483
LM 4115

జులై 2018: AS 3728, 4763, 5916, 6405, 6554, 6728, 6730, 6867, 6973, 7135,
AS 7185, 7328, 7329, 7399, 7487, 7488, 7496, 7497, 7498, 7499,
AS 7500, 7501,7502, 7503, 7505, 7506, 7507, 7508, 7509, 7510,
AS 7512, 7513, 7515.

మేనేజరు

# పరిప్రశ్న

- పరాశర ప్రసాద్

మరణవేదన భయంకరమైనదని శ్రీగురుదేవులు తరచుగా భక్తులను హెచ్చరించేవారు. “అది కఫపిత్తవాతములతో మానవుణ్ణి చాలా బాధిస్తుంది సుమా! ఆ బాధను గురించి చెబితే మీరు కంపించిపోతారు. వెయ్యి మండ్రగబ్బలు ఒక్కసారి కుడితే ఎంత బాధగా వుంటుందో ఎవరైనా వూహించగలరా?” వెంటనే ఒక భక్తుడు గురుదేవులను ప్రశ్నిస్తూ ‘అటువంటి మరణాన్ని జయించే మార్గం ఉన్నదా?’ అని అడిగాడు. సద్గురుదేవులు సమాధానం చెబుతూ “అది అసంభవం! జన్మించిన ప్రతివాడూ మరణించవలసినదే. అయితే సమర్థులైన సద్గురు దేవులను ఆశ్రయించి, లక్ష్యార్థ సాధన చేసిన వారు మాత్రం మరణ వేదన పొందరు. దేహాన్ని ఎవరైనా వదలిపెట్టక తప్పదు.



జన్మలేకుండా చేసుకుని, జన్మ రాహిత్యాన్ని సాధిస్తే మరణము వుండదు కదా! మరణము కూడా అవస్థే. దేహము త్యాగము చేసిన తరువాత తిరిగి జన్మకు వస్తే అది మరణము అవుతుంది. జన్మ లేకుండా చేసుకోవాలంటే నువ్వు అధికారివి కావాలి. గురుబిడ్డవి అవ్వాలి. అంటే సద్గురుమూర్తి అనుగ్రహానికి పాత్రుడవు కావాలి. సద్గురుమూర్తి ప్రసాదించిన లక్ష్యార్థాన్ని స్వీకరిస్తే ఆయన సంరక్షణలో వున్నట్లే కదా!

అయితే లక్ష్యార్థం తీసుకుని సాధన చేయకపోతే తోడుపెట్టిన పాలు విరిగిపోతే ఎలా నిరుపయోగమో నీ జీవితం కూడా అంతే సుమా! లక్ష్యార్థం స్వీకరించిన తరువాత మనస్సు చలించకూడదు. చలిస్తే తోడు పెట్టిన పాలను కదిపితే ఏమౌతుందో నీ జీవితం కూడా అంతే. (భక్తులను చూపిస్తూ, హెచ్చరిస్తూ ...) మీరంతా తత్త్వాన్ని జుర్రుకుంటున్నారు కాని అనుభూతిని పొందలేకపోవటానికి ఏమిటి కారణం? పెరుగును చిలికితేనే కదా వెన్న వచ్చేది. అలాగే శ్రవణం చేసిన బోధను మనస్సు పెట్టి మధన చేయాలి. అంటే విచారణ చేయాలి. అలా చేస్తే అమృతం దొరుకుతుంది. నాతో సంభాషణ చేస్తూ చాలా మంది చెబుతూ వుంటారు

'నేను చాలా పాపాలు చేశాను. నాకు ముక్తి లభిస్తుందా?' అని. అటువంటి వారందరికీ నేను చెప్పే సమాధానం ఒక్కటే ఎవరూ హెచ్చరించ కూండానే నేను పాపాలు చేశానని గ్రహించటం చాల గొప్ప విషయం. బోయవాడు ఎన్నో దుష్కృతాలు చేశాడు. ఎవరో చెబితే గానీ గ్రహించలేదు. అయినా రామనామస్మరణతో ఆ పాపాలన్నీ హరించి, అతను జ్ఞానిగా మారలేదా? తప్పులు అందరూ చేస్తారు. దానిని గుర్తించి, పశ్చాత్తాపపడి లక్ష్యార్థ సాధన చేసే సాధకులు తప్పక కృతార్థులవుతారు.

మానవుడు జన్మించినది మొదలు ఎన్నో పరిణామాలకు గురి అవుతాడు. ఆ మార్పులన్నీ వ్యావృత్తులే సుమా. అయితే పుట్టిన ప్రతివానిలో మార్పుచెందనిది ఒక్కటి వుంది. అది మానవుని మనుగడకు ఆధారమైనది. దానిని మానవుడు అనుక్షణమూ అనుభవిస్తూనే వున్నాడు. కానీ గుర్తించలేకపోతున్నాడు. అదే 'అహమహం' అంటే నీలో 'నేను'గా ప్రకాశించేది. అది ఎక్కడ వుంది? నీలో అంతర్గతంగా వుంది. అందువలనే అంతఃస్ఫురతంతం. నీలోనూ వుంది. నీకు వెలుపలా వుంది. ముందు నీలో గుర్తించు. అలా గుర్తించటానికి తోడ్పడేదే లక్ష్యార్థ సాధన.

## పెదనింద్రకొలను శాఖలో కార్యక్రమాలు

జూన్ 2018

08 శుక్రవారం - శ్రీగురుదశమి, రాత్రి 7గం.లకు శ్రీసద్గురుపాదపూజ.

28 గురువారం - నిజ జేష్ఠ పౌర్ణమి, రాత్రి 7గం.లకు శ్రీ సద్గురు పాద పూజ.

జూలై 2018

08 ఆదివారం - శ్రీగురుదశమి, రాత్రి 7గం.లకు శ్రీసద్గురుపాదపూజ.

23 సోమవారం - తొలి ఏకాదశి, రాత్రి 7గం.లకు శ్రీ సద్గురు పాద పూజ.

27 శుక్రవారం - (ఆషాఢ) శ్రీ గురు పౌర్ణమి, ఉదయం 11గం.లకు శ్రీ సద్గురు పాద పూజ.

**శ్రీకాళీవనాశ్రమం హైదరాబాదుశాఖవారిచే సరోజనీదేవి కంటి దవాఖానా వద్ద 21-5-2018న మజ్జిగ పంపిణీ చలివేంద్రం ఏర్పాటుచేశారు.**



ఈ కార్యక్రమం డా॥విక్రమ సింహారెడ్డి (రిటైర్డ్ ఇన్‌ఛార్జి సూపర్నిటెండెంట్, సరోజనీదేవి కంటిఆసుపత్రి)వారు ప్రారంభించారు. మరియు కాళీవనాశ్రమశాఖ కార్యదర్శి శ్రీరామకృష్ణ, సంయుక్త కార్యదర్శి ఎన్.మనోహర్ రావు, డా॥ సుధారాణి ప్రభృతులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణ కర్ణామృతము

- సుశీలా ప్రసాద

**ద్వితీయాశ్వాసము - 52 వ శ్లో॥**

**ఆన్తర్గృహే కృష్ణ మవేక్ష్య చోరం**
**బద్ధ్వా కవాటం జననీంగతైకా**
**ఉలూఖలే దామ నిబద్ధమేనం**
**తత్రాపిదృష్ట్వాస్తి మితాలభూవ.**



తాత్పర్యము -

ఒక గోపకాంత తన ఇంట్లో వెన్న దొంగిలిస్తున్న శ్రీకృష్ణుని చూసి, తలుపును మూసిపెట్టి వాని తల్లియగు యశోదమ్మ దగ్గరకు వెళ్ళి రోటి యందు త్రాటిచే కట్టి బడిన శ్రీకృష్ణుని చూసి ఘ్రాన్తపడిన దయ్యేను.

ఒక గోపిక తన యింట్లో వెన్న దొంగతనం చేస్తున్న శ్రీకృష్ణుని చూసి వెంటనే తలుపు గడియపెట్టి యశోదమ్మకి వాని దొంగతనం చెప్పాలని వాళ్ళింటికి వెళ్ళింది. ఆశ్చర్యంగా అక్కడ తల్లిచేత రోటికి త్రాడుతో కట్టబడిన శ్రీకృష్ణుని చూసి మేను మరచి నిర్ఘాంతపోయి నిలబడి పోయింది ఆ గోపిక!!!

'నేను సమస్తమూ సన్న్యసించాను' అని అనుకొనే వానికంటే, ఐహిక కర్మలు నిర్వహిస్తూనే 'ఇది నేను చేస్తున్నాను. నేను కర్తను' అని అనుకోని వాడే గొప్పవాడు.

'నేను సన్న్యాసిని' అని అనుకొనే సన్న్యాసి నిజమైన సన్న్యాసి కానేరడు. 'నేను గృహస్థును' అని అనుకోని గృహస్థు నిజమైన సన్న్యాసి.

- శ్రీ బాబూజీ మహారాజ్

# సగుణం - నిర్గుణం

- పాలూరి కాళీప్రసాద్

భగవంతుడు సాకారుడా? నిరాకారుడా? అని అనేకమంది చర్చింకుంటూ వుంటారు. ఆయనను సగుణంగా విగ్రహరూపంలో పూజించాలా? లేక నిర్గుణంగా ఆరాధించాలా అని కూడా ఈ మధ్యన తరచూ చర్చలు జరుగుతున్నాయి. ఇటీవల వస్తున్న కొన్ని సినిమాలు కూడా ఈ చర్చకు కారణమనుకోండి.

అయితే ఇలా చర్చించేవారు, ఈ విషయంపై వాదించి, వీలయితే బలవంతంగానైనా లేదా హింసతోనైనా అవతలవారిని తమ మార్గంలోకి తెచ్చుకోవాలని అనుకునేవారు కొన్ని విషయాలను మరిచిపోతున్నారు.

ముందుగా భగవంతుడు సర్వశక్తిమంతుడు అని అన్ని మతాలు బోధిస్తున్నాయి. ఆస్తికులందరూ ఒప్పుకుంటున్నారు. మరి సర్వశక్తి మంతుడైన వానికి సాకారంగానో, నిరాకారంగానో వుండే శక్తి లేదంటారా? ఆయనకు ఆ మాత్రం స్వతంత్రం కూడా ఈ భక్తులివ్వరా? నిజానికి సగుణానికి, నిర్గుణానికి భేదం లేదు. ఘనీభవించిన మంచు గడ్డ, ప్రవహించే నీరు, గాలిలో తేలిపోయే ఆవిరి అన్నీ ఒకే పదార్థం యొక్క భిన్నరూపాలు కదా?

ఇక అర్చనా విధానాల దగ్గరకు వద్దాం. భగవంతుడే ఈ సమస్త ప్రపంచాన్ని సృష్టించాడని అన్ని మతాలవారూ ఒప్పుకుంటారు. అంటే మనమందరం ఆయన సంతానమే కదా. ఒక తండ్రికి పదిమంది పిల్లలు వున్నారనుకోండి. వారందరికీ ఆయనను సేవించుకోవాలనే సద్బుద్ధి పుట్టింది. ఇప్పుడు వారందరూ తలోరకమైన సేవ చేసుకుంటే ఎక్కువగా సంతోషిస్తాడా? లేక అందరూ ఒకే విధంగా సేవిస్తాం అంటే సంతోషిస్తాడా? ఒకరు వంట చేసి, ఒకరు ప్రేమతో తినిపించి, మరొకరు కొత్త బట్టలు తెచ్చి, ఇంకొకరు కాళ్ళు పట్టి యిలా అందరూ కలిసి ఆయనకు అవసర మైన సేవలన్నీ చేస్తే ఆయన ఎక్కువ సంతోషిస్తాడు కదా?

గట్టిగా 70 - 80 ఏళ్ళు జీవించని మనమే పూటకో రకమైన తిండి, బట్ట, వినోదం, వ్యాపకం కావాలని కోరుకుంటున్నామే? ఒకే రకమైనది లభిస్తే బోర్ అని విసుక్కుంటున్నామే? మరి ఎన్నో కోట్ల సంవత్సరాల నుంచి వుంటూ ఇక ఎప్పటికీ అలాగే ఉండే భగవంతుడు

మాత్రం ఎప్పుడూ ఒకేలా ఉంటూ, ఒకే విధమైన పూజలు అందుకోవాలని శాసించే వారిని ఏమనాలి?

అందుకే మన భారతీయులు సనాతన ధర్మం భగవంతుని వివిధ రూపాలలో (ఇందులో అరూపం కూడా భాగమే), వివిధ నామాలతో, వివిధమైన అర్చనా విధులతో సేవించుకునే అవకాశం కల్పించింది. తన పేరు చెప్పి కొట్టుకునే కొడుకులు కన్నా, కనీసం తనకోసమైనా కలిసి వుండే కొడుకులను చూసే ఏ తండ్రియైనా సంతోషిస్తాడు. 'తమను ఆశ్రయించిన వారిని తరింపజేయటానికి నిర్గుణబ్రహ్మమైన శ్రీగురుదేవులు ఒక రూపాన్ని ధరించి వచ్చార'ని అమ్మ మనకు బోధించారు కదా!



పావులూరి కాశీవనాశ్రమ శాఖ యందు శ్రీరామంగారి సహస్రచంద్రోదయ దర్శన కార్యక్రమ సందర్భంగా సన్మానం చేస్తున్న దృశ్యం

శ్రీ అవధూతేంద్రసరస్వతి స్వామివారి ఆరాధనోత్సవాల సందర్భంగా శ్రీసద్గురు పాదపూజ





పావులూరు శాఖలో పంచాహ్నిక దీక్ష సందర్భంగా సంకీర్తన చేస్తున్న శ్రీమాతాజీ

# కర్మత్రయం

- పరాశర ప్రసాద్

ఇంద్రియాలతో చేసే ఏ పనైనా క్రియగా భావించబడుతుంది. అయితే మనస్సులో భావనకు అనుగుణంగా సంకల్ప ప్రేరణచేత, గుణాల ప్రేరణచేత చేసే పని ఏదైనా కర్మగా భావింపబడుతుంది. మనస్సులో సద్భావనతో చేస్తే అది సుకృతకర్మ అవుతుంది. అదే మనస్సులో వికార భావనతో చేస్తే అది దుష్కృత కర్మ అవుతుంది.

భగవంతుని పూజగాని, అర్చనగానీ చేసేటప్పుడు ఆ చేయించే వారు ఏవో క్రియలు చేయమంటారు. ఆ క్రియలు చేసేటప్పుడు మనసు దాని మీద లగ్నం చేయకుండా యాంత్రికంగా చేస్తే అవి కేవలం క్రియలుగానే మిగిలిపోతాయి. అలా కాకుండా భక్తిపారవశ్యంతో ప్రతిఫలాపేక్ష లేకుండా మనస్సు ఆ దైవంపైనే నిల్పి చేస్తే అది సేవగా భావన చేయబడుతుంది. ప్రతిఫలాపేక్ష లేదు కాబట్టి అది కర్మకాదు.

శాస్త్రరీత్యా చేయకూడని, ఆలోచించకూడని కర్మలను కుకర్మలు అంటారు. తాను ఆచరించే కర్మ ఇతరులకు సహాయకారిగా వున్నా, లేక దైవకార్యమైనా అది సుకర్మగా భావన చేయబడుతుంది. సుకర్మ కేవలం సాత్విక బుద్ధితో నిర్వహింపబడుతుంది. అసలు ఏ రకమైన కర్మ నిర్వహించక పోవటం వికర్మగా పిలువబడుతుంది. అది కూడా దోషమే. మానవుడు కర్తవ్య నిర్వహణతో కర్మాచరణ తప్పదు. అయితే ప్రతిఫలాపేక్ష లేకుండా కర్తృత్వ భావన లేకుండా ఆచరించే నిస్వార్థ నిష్కామ కర్మనే అకర్మ అంటారు. కర్మ ఆచరించినా ఫలాపేక్ష లేని కారణంగా కర్మఫలం అంటదు.

దేహేంద్రియాదుల ప్రమేయం కర్మాచరణలో లేకపోయినప్పటికి మనస్సులో రజో, తమో గుణప్రేరిత భావాలు, రాగద్వేషపూరిత భావాలు, ఈర్ష్య అసూయలు వ్యక్తం చేయటం ద్వారా ఆర్జించే కర్మ, అకర్మలో కర్మగా భావించబడుతుంది. జీవుడు యదార్థంగా స్వరూప జ్ఞాన స్వరూపుడు. కర్మవశం చేత శరీర ధారణ చేశాడు.

'బుద్ధి కర్మానుసారిణి' అని చెప్పబడింది. మనో బుద్ధి,

దేహేంద్రియాదులు అన్ని కర్మబద్ధులై వున్నాయన్నమాట. మానవుని జీవన విధానం కర్మత్రయము ఆధీనంలో వుంటుందన్నమాట.

కర్మత్రయం అంటే ఆగామీ, సంచిత, ప్రారబ్ధ కర్మములు. మానవుడు ఈ జన్మలో ఆచరించిన పుణ్య పాప కర్మల ఫలితంగా ముందు ఎన్నడో రాబోయే జన్మలో అనుభవించే కర్మఫలానికి ఆధారము ఆగామికర్మ. అలా కాకుండా పూర్మజన్మల యందు కర్మాచరణ ద్వారా ఆర్జించి, నిల్వయున్న కర్మఫలమే సంచితార్థము. మానవునికి ప్రస్తుతము ప్రాప్తమై వున్న జన్మకి ఆధారమైన కర్మమే ప్రారబ్ధ కర్మ. ప్రారబ్ధము అనుభవించక తప్పదు. అది అనుభవం ద్వారా మాత్రమే రహిత మవుతుంది.

అయితే సమర్థులైన సద్గురువును ఆశ్రయించిన సాధకుడు ఆయన ఆదేశానుసారం లక్ష్యార్థ సాధన ద్వారా ప్రారబ్ధ కర్మ సూక్ష్మాతి సూక్ష్మమైన అనుభవం ద్వారా రహితం అవుతుంది. ఎంతో క్లిష్టమైన సమస్యకు గురికావలసిన స్థితి నుండి అతితేలికగా దానిని అధిగమించే స్థితిని పొంది ప్రారబ్ధాన్ని రహితం చేసుకో గలుగుతాడు.

సంచితార్థం రహితం కావాలంటే సద్గురుమూర్తి బోధా శ్రవణం ద్వారా బుద్ధి వివేకవంతమైన విచారణతో జ్ఞానం సిద్ధించి సాధ్య పడుతుంది.

ఆగామి కర్మాచరణ అనుభవించకుండా తోడ్పడేది సద్గురు మూర్తి సమాశ్రయము, ఆయన ప్రసాదించిన లక్ష్యార్థ సాధన. అటువంటి సాధకుడు పుణ్యకర్మలను, వాటిని ఆచరించేవారిని గౌరవిస్తాడు. అంతేకాదు నిషిద్ధమైన పాపకర్మలను ఆచరించడు సరికదా! అటువంటి వారికి దూరంగా కూడా ఉంటాడు.

(గత సంచిక తరువాయి) # కైవల్యోపనిషత్ - రేఖ

కైవల్యం అంటే ఏది పొందితే ఇక పొందవలసినదేదీ లేదో అటువంటి కేవల స్థితి. ఈ స్థితి ఎటువంటిది అంటే ప్రపంచంలో ఎక్కడకి వెడుతున్నా మనకి తృప్తి ఆనందం కలగాలి. ప్రపంచ విషయ సుఖాలలో మనం తృప్తిని పొందుతున్నామా? అని మనం ఆలోచించాలి. బాహ్య ప్రపంచంలో తృప్తి లేదు. మనం చేసే ప్రతిపనిలోనూ ఆత్మభావన కలగి వుంటే, నిజమైన తృప్తి, ఆనందం వున్నాయి. అది 'నేను' అనే ఆత్మభావన నువ్వు పొందగలిగి వుంటే అది నువ్వే.

నువ్వు చూస్తేనే నీకు తృప్తి, ఆనందం. 'నేను' ఎప్పుడూ లేచి వుంది. ప్రొద్దుటే ఈ మేను నిద్ర నుండి మేల్కొన్నదంటే 'నేను' అనే చైతన్యం వుండబట్టే మేల్కొంది. ఈ దేహంలో చైతన్యం వున్నంతసేపే దీనికి గుర్తింపు. ఈ దేహం పోయిన తరువాత 'నేను' పోయాను అని ఈ మేను చెప్పదు. చైతన్యం ప్రాణరూపంలో వున్నంతసేపూ నేను ఈ పని చేశాను, నేను ఆ పని చేశాను అని, మేనుని గురించి మాట్లాడతాం. అసలు 'నేను' (చైతన్యం) ఈ మేనుకి ఆధారమై వుంది. 'నేను' అని మాట్లాడే నేను, అసలు 'నేను' కాదు. అది అహంకారపూరితమైన నేను.

గురుదేవులు ప్రసాదించే అనుభూతి అది మాటలకు, అక్షరాలకు అందేది కాదు. అది కేవలం అనుభవైకవేద్యం అటువంటి స్థితిని గురుదేవులను ఆశ్రయిస్తేనే పొందగలం. అసలు మనదైన ఆత్మవిద్య మనకి నేర్పించేవారు గురువులు. గురుదేవుల వెంటనైనా వుండాలి, లేదా ఇంటనైనా వుండాలి అంటారు. వెంటనుండే అవకాశం అది అందరికీ దొరకదు. కానీ గురు దేవులను మన హృదయంలో కట్టివేసుకోవచ్చు.

దేనిని కేవలం అనుభవించగలమో, ఏదైతే వున్నదో, అదియే కైవల్యం అని సూచిస్తోంది. నాలుగు వేదాలలో నుండి కొన్ని ఉపనిషత్తులు వచ్చాయి. అథర్వణవేదంలో నుంచి ఈ ఉపనిషత్తు వచ్చింది. ఈ కైవల్యోపనిషత్తుకి కొన్నిచోట్ల 'సహనావవతు .....' అన్న శాంతిమంత్రం, మరి కొన్ని చోట్ల 'భద్రం కర్ణేభిః ......' అన్న శాంతిమంత్రం వాడటం జరిగింది. ఏ శాంతి మంత్రంలోనైనా గురుశిష్యులిద్దరూ కలిసి వుంటేనే ఆత్మవిద్యను ముందుకు తీసుకువెళ్ళే భాగ్యం కలుగుతోంది. అది మన అదృష్టం.

అందుకనే సృష్టి మొదట్లోనే భగవంతుడు అలా పెట్టి వుంటాడు మనకి. కానీ ప్రపంచంలో ఏం చేసినా ప్రణవోపాసన అంటారు. కానీ, ఉపనిషత్తుల దగ్గరకి వచ్చేసరికి గురుశిష్యులిద్దరూ వుండాలి.

ఇక్కడ మనం ఉపనిషత్తు ఉపాసన చేస్తున్నాము. ఉపాసన అంటే ఇక్కడ మనం నేర్చుకున్నంత సేపూ మనస్సు ఇతరత్రా పోకుండా, ఒకే వస్తువు గురించి రమత చేస్తున్నాము. అదే ఉపాసన.

-సశేషం



బెంగుళూరులో త్రయాహ్నిక సత్సంగ కార్యక్రమాల సందర్భంగా కన్నాజి సుబ్బారావుగారి (స్వస్వరూపానంద) స్వగృహము నందు కలశస్థాపన, పూజ.



శ్రీ కైవారదత్త యోగి నారాయణ ఆశ్రమం, బెంగుళూరు నందు సత్సంగ సమావేశ దృశ్యం

శుభాభినందనలతో ...



VennTech
Manufacturer of
Ventilation System /
Air Handling Equipments
for Marine applications
PRODUCTS :
Blowers
ATU'S
Coolers
Moisture Separaters
Heat Exchangers
PLOT NO: 1-125/17/A, MIE, HAFEEZPET, MIYAPUR, HYDERABAD – 500 049.
MOBILE: 9000410044, TEL : 040 – 64100589, FAX:040-23116650
E-MAIL: VENNTEC@GMAIL.COM

# సమర్థ సద్గురు నాథుని దివ్య చరిత్ర

## భీమవరం తాతయ్యగారితో శ్రీబాబు

(గత సంచిక తరువాయి) - విజయేశ్వరానంద ప్రసాద్

అయితే జ్యోతిశ్శాస్త్రము నిజమా, కాదా అని తాతయ్యగారికి సందేహం కలిగింది. గురువు వద్ద మనస్సు దాచకూడదు గనుక శ్రీబాబునే అడిగేశారు. శ్రీబాబు "నువ్వు నన్ను అడిగి చాల మంచి పని చేశావు. సందేహం ఉన్న వాడికి శాంతి ఉండదు. నీ ప్రశ్నకి జవాబు చెబుతాను విను. శాస్త్రాలన్నీ సత్యమునే వచిస్తాయి. కానీ ఆ శాస్త్రాలను అధ్యయనం చేసేవారు పవిత్రవర్తనులై, నిష్కాములై, సత్య జిజ్ఞాస గలవారైనప్పుడే వారు ఆ శాస్త్రాలలో నిగూఢమైన సత్యాన్ని గుర్తించ గలుగుతారు. వారి వాక్కులు సత్యములు అవుతాయి. కాని పొట్టకూటి కోసం శాస్త్రాలను ఆశ్రయించిన వారు వంచకులే అవుతారు గాని ప్రయోజకులు కాలేరు. అన్నిటికన్నా ముఖ్యమైనది, గురు వాక్యమును మించినది లేదు. అది శాస్త్రములకు, వేదములకు, ఉపనిషత్తులకు కూడ ప్రమాణమే" అని చెప్పారు.



తాతయ్యగారు యీ విధంగా తమను తాము అన్ని విధాల సంస్కరించుకొని, శ్రీబాబు పరమానుగ్రహానికి పరిపూర్ణంగా పాత్రులైనారు. అందుకని శ్రీబాబు ఆయనతో, "తాతయ్యా! నీవు యిన్నాళ్ళూ ఎంతో దక్షతతో నీ వ్యవహారాలన్నీ చక్కబరచుకుంటూ వచ్చావు. పెద్దవాడవైనావు. పిల్లలు కూడా చేతికి అంది వచ్చారు. పిలుపు ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలియదు గదా! ఇక నీవు సంసార భారమంతా పిల్లలకు వదిలి, నిశ్చింతగా భగవన్నామం చేసుకోవటం అవసరము. నీ కుటుంబ క్షేమము నేను చూసుకుంటాను. నీవు హాయిగా నిశ్చింతుడవై, నిరంతరము శ్రీ శివ పంచాక్షరీ మహామంత్రమును జపిస్తూ నీ జన్మమును తరింపచేసుకో"మని ఆదేశించారు. తాతయ్యగారు ఆ క్షణం నుండి తమ అంత్యకాలం వరకు యితర చింతనలను విడిచి, నిరంతర పంచాక్షరీ జప దీక్షను

పాటించారు.

తాతయ్యగారిని, అమ్మమ్మగారిని వెంటబెట్టుకొని శ్రీబాబు ఉత్తర, దక్షిణ ప్రాక్పశ్చిమ యాత్రలన్నీ చేయించారు. అన్ని పుణ్య క్షేత్రాలూ దర్శనం చేయించారు. అన్ని పుణ్య నదులలోనూ తూర్పు పడమర సముద్రాలలోను, తమ చేతులతో తాతయ్యగారిని పసిపిల్లవాని వలె ఎత్తుకుని స్నానం చేయించారు. ఎన్నో పుణ్య కార్యాలు చేయించారు. ఎంతో ప్రేమాభిమానాలతో చూసుకున్నారు.

శ్రీబాబు ప్రతి యేటా చైత్ర వైశాఖ మాసములలో శ్రీకాళీ జయంతులు జరిపే వారు. మూడు సంవత్సరములు వరుసగా ప్రతి జయంతి ఉత్సవాలకు, తమతో బాటు తాతయ్యగారిని, అమ్మమ్మగారిని పీటల మీద కూర్చోబెట్టి జయంతులకు సంకల్పం చేయించి, దీక్షనిచ్చి పూర్తి చేయించారు. ఇహంలోనూ పరంలోనూ నెరవేర్చదగిన కర్తవ్యములన్నిటిని తాతయ్యగారిచేత శ్రీబాబు నిర్వహింప చేశారు. నిరంతర సాధనలో తమ జీవిత నాటక చరమాంకమును సార్థకం చేసుకొని తాతయ్యగారు 1973లో శ్రీ సద్గురు సాయుజ్యం పొందారు.

**విజయనగరం జిల్లా, రామభద్రపురం అగ్రహారం,**
**శ్రీశ్రీశ్రీ ఉమా వీరేశ్వరస్వామి ఆశ్రమం వ్యవస్థాపకులు**
**శ్రీ సాయినాన్నగారు సుమారు 180 దేవాలయాలను పునః ప్రతిష్ఠ చేయించారు.**

**2018 లో జరుపబోయే కార్యక్రమాలు**

**జూన్ – 25, 26, 27 తేదీలలో – విజయనగరం జిల్లాగంట్యాడ మండలం, కొర్లాం రామాలయం ప్రతిష్ఠ.**

**జూన్ – 29, 30, జులై 1వ తేదీలలో – విజయనగరం జిల్లా, ఎస్.కోట మండలం, కొత్తతలారి రామాలయం ప్రతిష్ఠ.**

**జులై – 6, 7, 8 తేదీలలో – విజయనగరం జిల్లా, ఎస్.కోట మండలం, పిల్ల అగ్రహారం వార్షికోత్సవం.**

పూర్తి వివరములకు సెల్ నెం. 99513 10045, 79013 41879 సంప్రదించవలెను.

(గత సంచిక తరువాయి) విష్ణు  కథలు - రమణ ప్రసాద్

# శ్రీరామకృష్ణ పరమహంస

"లోభికి తాను కూడబెట్టుకొన్న ధనంపైన మక్కువ, పతివ్రతకు భర్తయెడల ప్రేమ, తల్లిదండ్రులకు ఏకైక పుత్రుడి పట్ల అనురాగం - ఈ మూడు ముప్పిరికొనినప్పుడు ఉండే తీవ్ర పరితాపం ఎలాంటిదో ఊహిస్తే తన భగవదనురాగాన్ని, భగవత్పరితాపాన్ని కించిత్తు గ్రహించవచ్చ"ని శిష్యులకు తెలిపేవాడు.



దాదాపు ఈ సమయంలో తన స్వగ్రామమైన కామార్పుకూర్ ఒకపారి వెళ్ళాడు. వివాహంచేస్తే అతడి భగవదున్మాదం, లౌకిక విముఖత పోయి కొంత లొంగుబాటులోకి వస్తాడనీ, సంసార ధోరణి అలవడుతుందని తల్లి చంద్రమతీదేవి తలపోయసాగింది. తదనుసారం సమీప గ్రామం లోని రామచంద్ర ముఖోపాధ్యాయుడి కుమార్తె అయిన శారదామణీదేవి అనే ఐదేళ్ళ బాలికను శ్రీ రామకృష్ణునికి ఇచ్చి వివాహం చేశారు. కాని అతడి దివ్యోన్మాదం తగ్గలేదు. 1860 సంవత్సరంలో దక్షిణేశ్వరానికి రాగానే భగవదున్మాదంలో మునిగిపోయాడు.

ఇంతదాకా శ్రీరామకృష్ణుడు తన భక్తి సాధనలను ఏ గురు సహాయం లేకుండా స్వయంగా సాగిస్తున్నాడు. ఇప్పటినుంచి దైవ నియంత్రితులై గురువులు అతడిని వెదుక్కుంటూరాసాగారు. మానవాళి ఇంతకు ముందు కనివిని ఎరుగని వివిధ సాధనలను అతడు అతి శీఘ్రంగా అభ్యసించాడు.

శ్రీరామకృష్ణుడి ప్రధమ గురువు భైరవీ బ్రాహ్మణి అనే యోగినీమణి. ఈమె విశేష విద్యావంతురాలు. తాంత్రిక సాధనలలో అఖండ విజయాన్ని పొందిన మహనీయురాలు. అరవైనాలుగు శాక్తేయి తంత్రాలలోని ప్రధాన సాధనలన్నిటినీ శ్రీరామకృష్ణుడు ఈమె శిక్షణలో జయప్రదంగా అభ్యసించాడు. జగజ్జననిని దైవంగా

భావించి చేయాల్సిన యోగ సాధనలు అత్యంత కష్టతరం, అసాధ్యం అయిన వాటిని శ్రీరామ కృష్ణులు అవలీలగా సాధించగలిగారు. ఈ తాంత్రిక సాధనలు నానా రూపాలలో పరమేశ్వర సాక్షాత్కారాన్ని అతడికి ప్రసాదించటమే కాక, ప్రతి స్త్రీ పరమేశ్వర రూపమే అనే నిశ్చయం అతని హృదయంలో నెలకొన్నది.భైరవీ బ్రాహ్మణి పండిత మహాసభ జరిపి రామకృష్ణుడు అవతారపురుషుడని ప్రకటించింది.

శ్రీరామకృష్ణులు చేసిన వైష్ణవ సాధనలలో సఖ్య, దాస్య, వాత్సల్య మధురభావాలనే వాటిలో ఏదో ఒక భావంతో భగవంతుడితో సన్నిహిత సంబంధాన్ని ఏర్పర్చుకొని సాధకుడు భగవంతుణ్ణి భజిస్తాడు. ఒకదాని వెంట ఒకటిగా శ్రీ రామకృష్ణుడు వీటినన్నిటినీ సాధించాడు. దాస్యభావంతో తాను హనుమంతుడననీ, మధురభావంతో రాధననీ తాదాత్మ్యం పొందాడు.

తదుపరి 1864 సంవత్సరంలో అద్వైత వేదాంత యతివరేణ్యుడు అయిన తోతాపురితో శ్రీరామకృష్ణులకు సహచర్యం లభించింది. దైవ నియంత్రితుడై తోతాపురి శ్రీరామకృష్ణునికి సన్యాసదీక్ష ఇచ్చాడు. తోతాపురి శిక్షణలో అతడు నిర్గుణ బ్రహ్మధ్యానంలో ఉత్తీర్ణుడై అఖండ బ్రహ్మసాక్షాత్కారాన్ని పొందాడు. బ్రహ్మానుభవ వాఙ్మయంలో సమస్త సాధనల పరమావధి అయిన నిర్వికల్ప సమాధి శ్రీరామ కృష్ణులకు మూడు రోజులలో కరతలామలకమైంది. ఎక్కడా మూడు రోజులకంటె ఎక్కువ నిలువని పరివ్రాజికోత్తముడైన తోతాపూరి శ్రీరామ కృష్ణుడి అఖండ ప్రతిభచే ఆకట్టుకోబడి దాదాపు ఒక ఏడాది అతని సహచర్యంలో గడిపాడు. శ్రీరామ కృష్ణుడు గురువునకు గురువై సగుణ బ్రహ్మ భావాన్ని జగన్మాతృభావనని తోతాపురికి అలవరిచాడు.

-సశేషం

---

Printed, and Published by C.V. Ramana Babu, on behalf of YOGINI SRI CHANDRA KALI PRASADA MATHAJI CHARITABLE TRUST and Printed at Samardha Sadguru Publications, D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh, and published at D.No. 3-499, Sri Kali Gardens Ashram, Nambur - 522508, Guntur Dist., Andhra Pradesh. Editor - DUGGIRALA JAGANMOHANA BALA KRISHNA LAL